నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 28, ఫిబ్రవరి 2023 16 పేజీలు





# జగన్మోహిని అలంకారంలో శ్రీ లక్ష్మీనరసింహుడు

సాంప్రదాయంగా ఎదుర్కోలు మహోత్సవం

నేడు కళ్యాణోత్సవానికి ముస్తాబు

హాజరుకానున్న సీఎం కేసీఆర్ దంపతులు, పలువురు ప్రముఖులు

2లో...

## గుండెపోటును అధిగమించేందుకు..

# చర్యలు



రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు మరో కార్యక్రమ ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. అకస్మాత్తుగా గుండెపోటు వస్తే కార్డియో పల్మనరీ రిసస్సిటేషన్(సిపిఆర్)లో శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగానే సోమవారం హైద్రాబాద్‌లో వైద్య సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిపిఆర్ చేయడం ద్వారా అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వ్యక్తి ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో పోలీసులు, మున్సిపల్ కార్మికులు, ఆశా వర్కర్లు, 108 సిబ్బంది, ఎఎన్‌ఎం, అంగన్‌వాడీ వర్కర్లు, జిమ్‌లలో ఎంపిక చేసిన వారికి శిక్షణ ఇచ్చేందుకు వైద్య ఆరోగ్యశాఖ నిర్ణయిం చినట్లు అధికారులు పేర్కొంటున్నారు.

నడిగూడెం, ప్రభాతవార్త

ఉరుకుల పరుగుల జీవితం. నేటి సమాజంలో మనిషి జీవితం యంత్రంలా తయారైంది. రోజుకు రెండు మూడు రకాల పనులు చేసుకోకపోతే కుటుంబం గడవడం కష్టం. రోజు రోజుకూ పనిభారం పెరుగుతుంది. ప్రస్తుత పరిస్థితులను అధిగమించాలంటే యంత్రంలా పనిచేయక తప్పదు. ఈ నేపథ్యంలోనే మానవులపై ఒత్తిడి పెరుగుతుంది. దీంతో ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కోక తప్పడం లేదు. ప్రధానంగా కరోనా మహమ్మారి

ఫ్రంట్ లైన్ ఉద్యోగులకు సిపిఆర్‌లో శిక్షణ

వైద్య ఆరోగ్యశాఖ నిర్ణయం

ప్రభుత్వ ఆలోచన

హర్షణీయమంటున్న ప్రజలు

గుండెపోటుకు గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలి : డాక్టర్ లక్ష్మీప్రసన్న

వివరాలు 2లో..




# పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న బీజేపీ

**మంత్రి జగదీశ్‌రెడ్డి**

హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 27:

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ 50వేల కోట్ల ప్రజాధనాన్ని తమ దోస్తుకు కట్టబెడుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సోమవారం హాలియా మార్కెట్ నూతన పాలక మండలి ప్రమాణస్వీకారంలో పాల్గొని మాట్లాడుతూ పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి పేద ప్రజల జేబులు మోదీ కొడితే, పేద ప్రజల కడుపు కేసీఆర్ నింపుతున్నాడని తెలంగాణ రాష్ట్రంలో అకలి కేకలు లేవని తెలంగాణ తప్ప దేశవ్యాప్తంగా 35 శాతం ప్రజలు అకలితో అలమటిస్తున్నా రన్నారు. వ్యవసాయ, విద్యుత్ రంగాలను ప్రైవేటీకరణ చేసే ప్రయత్నం మోడీ చేస్తుంటే కేసీఆర్ నీలదీస్తున్నారని అన్నారు. కేంద్ర మంత్రులు తెలంగాణలోకి వచ్చి కార్నర్ మీటింగ్‌లు పెడుతున్నారని వారిని 2లో...



2లో...

# రాహుల్ భారత్ జోడో యాత్ర చారిత్రాత్మకం

నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

## పొదుపు సంఘాల పేరిట రూ.1.2కోట్లకు

# టోకరా

2లో...



- నిధుల దుర్వినియోగానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి
- న్యాయం చేయాలంటూ అధికారులకు వినతి

మిర్యాలగూడ క్రైం,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

పేద, మధ్యతరగతి మహిళ అర్థిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని పొదుపులతో తమ అర్థిక అవసరాలు తీర్చేందుకు అశపడిన అశాజీవులకు పొదుపు సంఘాల పేరిట వెలిసిన సంస్థ నిండుగా ముంచింది.



వివరాలు లోపలి పేజీల్లో...

# నిందితులను కఠినంగా శిక్షించాలి

డాక్టర్ ప్రీతి మృతికి నిరసనగా జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు



## అకస్మాత్తుగా గుండె పోటు వస్తే అధిగమించేందుకు చర్యలు

**(మొదటి పేజీ తరువాయి..)**

వ్యాపించినప్పటి నుండి ఆరోగ్య సమస్యలు అధికమయ్యాయి. ముఖ్యంగా గుండెపోటు సమస్య తీవ్రమైంది. మామూలుగా గుండెపోటు అనేది కార్డియో వాసు క్యులర్ సమస్య. ఈ సమస్యతో ఎంతో మంది ఇబ్బందులు పడుతున్నారు. గుండెపోటు రాకుండా ఉండాలంటే ఆరోగ్యంపై శ్రద్ధ చూపాల్సి న అవసరం ఉంది. తక్కువ వయస్సు ఉన్న వారు కూడా ఈ మధ్య కాలంలో గుండెపోటుకు గురవుతున్నారు. ఛాతీలో విపరీతమైన నొప్పి ఉంటే వెంటనే డాక్టర్లను సంప్రదించాలి. గుండెపోటు వచ్చే ముందు ఛాతీలో విపరీతమైన నొప్పితో పాటు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడుతుంది. శరీరంలో తీవ్రమైన అలసట కలుగుతుంది. గుండెపోటు అనేది గుండె యొక్క కండరాలకు రక్తం వెళ్లకుండా నిలుపుదల చేస్తుంది. హై బీపీ, హైపర్ టెన్షన్ ఉండడంతో గుండెపోటు వచ్చే అవకాశం ఉంటుంది. అంతే కాకుండా హై బీపీతో పాటు షుగర్ వ్యాధి ఉండి షుగర్ లెవల్స్ అప్ అండ్ డౌన్ అయితే కూడా గుండెపోటు వచ్చే అవకాశం ఉంటుందని డాక్టర్లు పేర్కొంటున్నారు. డిప్రెషన్‌తో భాదపడే వారు కూడా కొన్ని సందరా భల్లో హార్ట్ ఎటాక్‌కు గురవుతుంటారు. పలు రకాల అనారోగ్య సమస్యలతో భాదపడే వారు నడుస్తూ ప్రయాణిస్తూ మాట్లాడుతూ గుండెపోటుకు గురవుతున్నారు. ఇగీవల కాలంలో రాష్ట్రంలో పలుచోట్ల ఈ రకమైన సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో తీసుకోవాల్సి న చర్యలపై వైద్య ఆరోగ్యశాఖ కార్యాచరణ ప్రణాళికను రూపొందించే పనుల్లో నిమగ్నమైంది. ఇప్పటికే వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య తెలంగాణ దిశగా ఎన్నో కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు మరో కార్యక్రమ ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. అకస్మాత్తుగా గుండెపోటు వస్తే కార్డియో పల్మనరీ రిసఫికేషన్(సిపిఆర్)లో శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అందులో బాగంగానే సోమవారం హైద్రాబాద్‌లో వైద్య సిబ ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిపిఆర్ చేయడం ద్వారా అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వ్యక్తి ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో పోలీసులు, మున్సిపల్ కార్మికులు, ఆశా వర్కర్లు, 108 సిబ్బంది, ఎఎన్ఎం, అంగన్‌వాడీ వర్కర్లు, జిమ్‌లలో ఎంపిక చేసిన వారికి శిక్షణ ఇచ్చేందుకు వైద్య ఆరోగ్యశాఖ నిర్ణయించినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలోనే శిక్షణ కార్యక్రమాని ్న ప్రారంభించారు. వైద్య అధికారులు శిక్షణ తీసుకున్న అనంతరం మండల స్థాయిలో ఫ్రంట్ లైన్ ఉద్యోగులకు శిక్షణ ఇవ్వనున్నారు. ఆకస్మిక గుండెపోటు సంఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో వారి ప్రాణాలను కాపాడేందుకు సిపిఆర్‌లో శిక్షణ ఇచ్చేందుకు నిర్ణయించినట్లు ప్రభుత్వం, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అంటున్నారు. అకస్మాత్తుగా ఛాతీలో నొప్పి వచ్చి అక్కడే పడిపోతే సమీపంలో ఉన్న వారు రెండు చేతులతో ఛాతీపై బలంగా నొక్కాలి. అనంతరం రెండు ముక్కు రంధ్రాలు మూసి నోట్లోకి గట్టిగా గాలి ఊదాలి. ఈ విధంగా మూడు, నాలుగు సార్లు చేయడమే సిపిఆర్ అంటారు. ఇలా చేస్తే తిరిగి గుండె కొట్టుకునే అవకాశం ఉంటుందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. అందుకే శిక్షణ అమలుకు ఇచ్చేందుకు చర్యలు చేపట్టారు. సడెన్ కార్డియాక్ అరెస్టుకు గురైన వారికి సిపిఆర్ ఎలా చేయాలో తెలియనందున ఫ్రంట్ లైన్ ఉద్యోగులకు శిక్షణ ఇచ్చేందుకు వైద్య ఆరోగ్య శాఖ ముందుకు వచ్చింది. ప్రతి ఒక్కరు పది కాలాల పాటు ఆరోగ్యంగా, కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని భావిస్తారు. ఈ నేపథ్యంలో అకస్మాత్తుగా గుండె పోటుకు గురై వారి ప్రాణాలు కాపాడేందుకు సిపిఆర్ ఎంతగానో దోహదపడనున్నందున ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రతి ఒక్కరు స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**గుండెపోటుకు గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలి**

**: డాక్టర్ లక్ష్మీప్రసన్న**



వయస్సుతో సంబంధం లేకుండా గుండెపోటు వస్తున్నందున జాగ్రత్తలు తీసుకోవాలి. యువతకు గుండెపోటుకు గురి కాకుండా ఆహార నియమాలు పాటించాలి. కూల్‌డ్రింక్స్, ప్యాకెట్ ఫుడ్స్, బేకరీ ఫుడ్స్, ఫారం గుడ్లు, ఫారం చికెన్, ఎక్కువగా ఫోన్‌లో మాట్లాడడం, రాత్రి వేళల్లో ఆలస్యంగా పడుకోవడం, వాకింగ్ చేయకపోవడం తదితర కారణాలతో గుండెపోటుకు గురయ్యే అవకాశాలు ఉంటాయి. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ఎక్కువగా తినాలి. కొబ్బరి నీళ్లు, నేచురల్ జ్యూస్‌లు తాగాలి. మొక్కజొన్న, జొన్నరొట్టెలు, చిరుధాన్యాలు తినాలి. శరీరానికి సూర్య కిరణాలు తాకనివ్వాలి. వైద్య సిబ్బందికి సిపిఆర్‌లో శిక్షణ ఇస్తున్నారు. అనంతరం గ్రామాల్లో ఫ్రంట్ లైన్ ఉద్యోగులకు శిక్షణ ఇచ్చి అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వారి ప్రాణాలు కాపాడేందుకు చర్యలు తీసుకోనున్నారు.

## జగన్మోహిని అలంకారంలో శ్రీ లక్ష్మీనరసింహుడు

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**

యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ స్వామివారిని జగన్మోహిని అలంకారంలో భక్తులకు దర్శ మిచ్చారు. సాయంత్రం అశ్వవాహన సేవలో శ్రీ స్వామి వారు ఊరేగారు. ఉదయం శ్రీ స్వామివారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం జగన్మో హినిగా అలంకరించి ప్రధాన అర్చకులు నల్లన్ తీగల్ లక్ష్మీ నరసింహ చార్యు లు ఆధ్వర్యంలో ఉప ప్రధాన అర్చకులు, అర్చక బృందం, పారాయనీకులు అత్యంత వైభవంగా ఆలయ మాదవీధులలో ఊరేగించారు. ఈ వేడుకల్లో చైరమన్ నరసింహ మూర్తి, జీవో గీత, డీఈఓ దోర్బల భాస్కర శర్మ, ఏఈఓలు గజ్వేల్ రమేష్‌బాబు, గట్టు శ్రవణ్‌కుమార్ గుప్తా, రామ్మోహన్, ఆలయ సూపరిండెంట్ సురేందర్‌రెడ్డి, వెంకటేశం, శ్రవణ్‌కుమార్, ఇతర అధికారులు సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. జగన్మోహిని అలంకార సేవ విశిష్టతను ప్రధాన అర్చకులు వివరించారు. సాయంత్రం శ్రీ స్వామి వారు అశ్వవాహన సేవలో అలంకరించి ఎదురుకోలు మహోత్సవం నిరవ్హఇంచారు. శ్రీ స్వామివారి వార్షిఖ బ్రహ్మోత్సవములలో అత్యంత ప్రాధాన్యత కలిగిన వేడుక ఎదుర్కోలు మహోత్సవం సర్వ సమ్మోహనాకురుడైన శ్రీ స్వామివారు ఆశ్వవాన రోడుడై భక్తకోటిని కటాక్షించు తిరువిధి ఉత్సవ సేవలో ఆస్థాణ మంటపంలోకి విచ్చేయగా ఒకవైపు అమ్మవారు సర్వాలంకార శోభితురాలై స్వామి అనుగ్రహాన్ని లోకాలకు అందించుటకై విశ్వశాంతికై కళ్యాణ మహోత్సవాన్ని స్వీకరించదలచి నిర్వహించబడు ఎదురుకోలు సన్నాహము అత్యంత సాంప్రదాయ బద్ధంగా నిర్వహజంచారు. అంతకు మందు సాంస్కృతిక కార్యక్రమాలు ధార్మిక సాహిత్య సంగీత కార్యక్రమాలు జరిగాయి. కళ్యాణోత్సవానికి ఏర్పాట్లు పూరిత యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి ఉద్ఘాతన అనంతరం ప్రధానాలయంలో మొదటి సారిగా బ్రహ్మోత్సవాల సందర్భంగా కళ్యాణోత్సవం నిర్వహించేందుకు ఆల య అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆలయ తూ ర్పు భాగంగా మూడవీధుల్లో కళ్యాణవేదికను ఏర్పాటు చేశారు. దాదాపు 40 0 మంది జంటలు రూ,3వేల టికెట్ రుసుము చెల్లించి కళ్యాణోత్సవంలో పాల్గొంటున్నారు. అంతేకాకంఉడా ముఖ్యమంత్రి కేసీఆర్ దంపతులు కళ్యాణ తలంబ్రాలను, పట్టు వస్త్రాలను సమర్పించేందుకు ఈ కార్యక్రమంలో పాల్గొ ంటున్నారు. సినీ హీరోలు చిరంజీవి, పవన్‌కళ్యాణ్, ఇతర ప్రముఖులతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రులు పలువురు ఈ తంతులో పాల్గొంటున్నారు. అందుకు పోలీసులు, ఆలయ అధికారలు తగిన ఏర్పాటు చేశారు. మంగ ళవారం రాత్రి 8 గంటల సమయంలో శ్రీ స్వామివారి తిరు కళ్యాణోస్వ వేడుకలు అంగరంగ వైభవంగా జరగనున్నట్లు ఆలయ అధికారులు చెప్పారు.

## రాహుల్ భారత్ జోడో యాత్ర చారిత్రాత్మకం

**కోదాడ రూరల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

దేశాని ్న విభజించి రాజకీయ లబ్ది పొందాలని బిజెపితో పాటు మరి కొన్ని పార్టీలు ప్రయత్నిస్తున్నాయని నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశ సమగ్రత, సమైక్యతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. దేశాన్ని కాపాడుకునేందుకు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర దేశ చరిత్రలోనే చారిత్రాత్మక ఘట్టమని కితా బు ఇచ్చారు. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 150 రోజుల పాటు 3500 కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టారన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో సఫరత్ చోడో అనే నినాదంతో దేశాన్ని ఏకం చేసేందుకు చేసిన యాత్ర విజయవంతమైందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండ గట్టేందుకు రాహుల్‌గాంధీ ప్రజలతో మమేకమయ్యారన్నారు. దేశంలో, రాష్ట్రంలో పెరుగుతున్న ధరలు, నిరుద్యోగ సమస్య పాలకవర్గాల వైఫ ల్యాలను రాహుల్‌గాంధీ సందేశాన్ని ప్రజలకు అందించేందుకు హాత్ సే హాత్ అంటే చేయి చేయి కలిపి గడప గడపకు కాంగ్రెస్ యాత్రను చేపడుతున్నట్లు తెలిపారు. కోదాడ నుండి ప్రారంభమయ్యే ఈ యాత్రకు ఏఐసీసీ ఇంచార్జి మాణిక్యరావ్ ఠాక్రే, ఏఐసీసీ కార్యదర్శి పోతురాజులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా జరిగే ఈ యాత్రకు తనతో పాటు పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రి జా నారెడ్డి, దామోదర్‌రెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ ముఖ్య నా యకులు పాల్గొంటారని తెలిపారు. యాత్రకు పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్య కర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నా యకులు వంగవీటి రామారావు, తూమాటి వరప్రసాద్‌రెడ్డి, చింతలపాటి శ్రీ నివాస్, సంతోష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గరిణె శ్రీధర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, షాబుద్దీన్, కోటిరెడ్డి, రజనీకాంత్ పాల్గొన్నారు.

## పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న బీజేపీ

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రజలు నిలదీయాని పిలుపునిచ్చారు. బీపేపీ పాలిత రాష్ట్రాల్లో 6,7 గంటల విద్యుత్ మాత్రమే ఇస్తున్నారని ఉచిత విద్యుత్ ఇవ్వడం లేదని దీంతో మహారాష్ట్ర, కర్ణాటక సర్పంచ్‌లు తెలంగాణలో కలుపుకోవాలని కోరినట్లు గుర్తు చేశారు. 18 సంవత్సరాలు మంత్రిగా ఉన్న జానారెడ్డి రాజవరం మేజర్ చివరి భూములకు నీటిని ఎందుకు ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. సాగర్ ప్రజలకు మంచినీటి ఇవ్వలేని దుస్థితి వారిదని, అటు గ్రామ పంచాయతీగా, ఇటు మున్సిపాలిటీగా చేయలేక ఉండడంతో కేసీఅర్ ప్రభుత్వమే మున్సిపాలిటీ చేసిందన్నారు. ఏపీ ప్రజలు కూడా కేసీఅర్ నాయకత్వం కావాలని కోరుకుంటున్నారని, వివిధ సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ, వ్యవసాయానికి పెద్దపీఠ వేయడంతో 40 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి నుంచి తెలంగాణ 3 కోట్ల ధాన్యం పండించే విధంగా తయారై దేశంలోనే నెంబర్ 1కి చేరిందన్నారు. అదే విధంగా మాంసం ఉత్పత్తిలో ఎగుమతులు చేసే దశకు చేరిందన్నారు. బీజేపీ ప్రభుత్వం మతకల్లాలను సృష్టిస్తూ పబ్బం గుడపుకుంటుందన్నారు. ఈడీ, సీబీఐ, ఐటీలకు కేసీఅర్ బయపడరని పేర్కొన్నారు. యాదాద్రిని 3 సంవత్సరాల్లోనే నిర్మించిన ఘనత కేసీఅర్‌ది అన్నారు. ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ మాట్లాడుతూ సాగర్ అభివృద్ధికి 700 కోట్లు ఖర్చు పెట్టిన ఘనత కేసీఅర్‌ది అని, ఎన్నికల హామీ మేరకు డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశారని నెల్లికల్లు లిఫ్ట్ పనులు కొనసాగుతున్నాయని, కాంగ్రెస్‌లో నాయకులకు సుతులు లేవని విమర్శించారు. ఎమ్మెల్యే నోఎముల భగత్ మాట్లాడుతూ 2017లో వరద కాల్వ ద్వారా 12వేల ఎకరాలకు సాగునీరు అందించిన ఘనత కేసీఅర్‌ది అని 2014 నుంచి 440 కోట్లతో నియోజకవర్గంలో సబ్ స్టేషన్‌లు ట్రాన్స్‌ఫార్మర్లు మంత్రి చొరవతో ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. డయాలసీస్ సెంటర్, 50 పడకల ఖస్పత్ర అప్‌గ్రేడ్ చేశామని ప్రభుత్వం కొనసాగిస్తున్న సంక్షేమ పథకాలను నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ చేరవేస్తున్నామని తెలిపారు. అంతకు ముందు నూతన మార్కెట్ చైర్మన్‌గా జవ్వాజి వెంకటేశంయాదవ్, వైస్ చైర్మన్‌గా అడెపు రామలింగయ్య, డైరెక్టర్ల చేత ఏడీఏ శ్రీకాంత్ ప్రమాణస్వీకారం చేయించారు. వీరిని మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే నోముల భగత్‌లు ఘనంగా సన్మానించారు. సమావేశానికి ముందు రామాలయం నుంచి లక్ష్మి నర్సింహాగార్డెన్స్ వరకు మహిళా కోలాటాలు, బాణాసంచా మోతలతో తరలివచ్చిన కార్యకర్తలతో భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం నూతన పాలక మండలిని పలువురు ఘణంగా సన్మానించారు. మంత్రి జగదీశ్వర్‌రెడ్డికి అర్‌డీవో చెన్నయ్య పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతించారు. కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్, జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, జెడ్‌పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, ఎంపీపీ బొల్లం జయమ్మ, డీసీసీబీ డైరెక్టర్ విరిగినేని అంజయ్య, మున్సిపాల్ చైర్‌ఫర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, కరుణ అనూష, నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, కర్ణ బ్రహ్మారెడ్డి, నిడమనూరు మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, గుంటుక వెంకట్‌రెడ్డి, నల్లగొండ సుధాకర్, కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, తాటి సత్యపాల్, జటావత్ రవినాయక్, పట్టణ అధ్యక్షులు చెరుపల్లి ముత్యాలు, గజ్జెల శ్రీనివాస్‌రెడ్డి, బాణావత్ బాబురావునాయక్, డీవీఎన్ రెడ్డి, బిక్షానాయక్, కార్యదర్శి శ్రీనాథరాజు, డైరెక్టర్లు చిట్టిపోలు వెంకటేశ్వర్లు, ముప్పారపు శేఖర్, పొదిల శ్రీనివాస్, బూడిద హరికృష్ణ, పగిడిమర్రి మరియమ్మ, ఉడుతూరి శ్రీనివాస్‌రెడ్డి, సురభి రాంబాబు, రమావత్ రాజేష్‌నాయక్, సయ్యద్ మస్తాన్, సపావట్ హరిసింగ్, జటావత్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తా, చైర్మన్ జవ్వాజి వెంకటేశం: హాలియా వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఇటు రైతులను, వ్యాపారులను సమన్వయ పరుస్తూ రైతులకు గిట్టుబాటు ధర అందిస్తానని అన్నారు. మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే నోముల భగత్, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్‌ల సహకారంతో మరింత ముందుకు తీసుకెళ్తానని పేర్కొన్నారు.

## పొదుపు సంఘాల పేరిట రూ.1.2కోటి టోకరా

వివరాల్లోకి వెళ్లితే.. పట్టణంలోని ముత్తిరెడ్డికుంట, తాళ్లగడ్డ, బంగారుగడ్డ, వినోభనగర్, ఈదులగూడెం తదితర ప్రాంతాల్లో సుమారు 3500మంది మహిళలు సభ్యులుగా స్నేహపరస్పర సహాయక సహకార పొదుపు, పరపతి సంఘాల సమాఖ్య సంస్థల పేరుతో 28 ఏళ్ల క్రితం సభ్యురాలు నెలకు 100 పొదుపుతో నెలవారికి సంస్థలో పొదుపు చేస్తున్నారు. పొదుపు చేసిన 100కు మరో 100 చెల్లిస్తామని నమ్మబలికిన నిర్వాహకులు అవి చేయకపోగా ఫిక్స్‌డిపాజిట్ పేరిట పెద్ద మొత్తంలో సభ్యుల నుండి డబ్బులు వసూలు చేసి ఇప్పటి వరకు తిరిగి ఇవ్వలేదని విషయం అడిట్ ద్వారా తెలుసుకున్న బాధిత పొదుపు సంఘాల సభ్యులు అందోళణ చేపట్టారన్నారు. తాము దాచిన సొమ్మును తిరిగి ఇవ్వకుండా అరేళ్ల నుండి సంఘ సభ్యులను ఇబ్బంది పెడుతున్న నిర్వాహకులు కృష్ణవేణి, శంకర్, వేణుగోపాల్, నరేష్, శ్రీనివాస్‌లను అడిగినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. దీనిపై సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి బాధిత మహిళలతో కలిసి సోమవారం మిర్యాలగూడ అర్డీఓ, డిఎస్‌పి కార్యాలయాల ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం అర్డీఓ బి.చెన్నయ్య, డిఎస్‌పి వెంకటగిరిలకు నిందితులపై చర్యలు తీసుకోవాలంటూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లు గౌతమ్‌రెడ్డి, మంగారెడ్డి, పోలేబోయిన వరలక్ష్మి, యాదగిరి, బిక్షం, మాధవరెడ్డి, అకారపు రాములు, బాధ్యులు నాగమణి, గోవిందమ్మ, అంజమ్మ, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలంటూ విద్యా సంస్థల బంద్

*నడిగూడెం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

మెడికో ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సేవాలాల్ సేన ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని తెల్లబెల్లి, ఎఖ్లాస్ ఖాన్‌పేట గ్రామాల్లో విద్యా సంస్థల బంద్ నిర్వహించారు. సీనియర్ విద్యార్థి సైఫ్ ర్యాగింగ్ పేరుతో వేధించడంతోనే ప్రీతి మృతి చెందిందన్నారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రీతి కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని సేవాలాల్ సేన విద్యార్థి నాయకుడు లావుడ్యా పవన్, కళ్యాణ్ నాయక్ అన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా చట్టపరమైన చర్యలు



తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు సైదానాయక్, సాయినాయక్, బాబూనాయక్ తదితరులు పాల్గొన్నారు. టిఎస్ యుటిఎఫ్ పక్షాన ప్రీతికి నివాళులు అర్పించారు. కాళోజి హెల్త్ యూనివర్సిటీని ప్రక్షాళన చేయాలని, యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు మోతీలాల్ నాయక్, ప్రధాన కార్యదర్శి తొడేటి బాబు అన్నారు. ఉన్నత విద్యా సంస్థలు కుల వివక్షత కేంద్రాలుగా మారాయన్నారు. నింది తులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు. కాలేజి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్. భిక్షం డిమాండ్ చేశారు. ఈ కేసులో మెడికల్ కళాశాల హెచ్‌వోడిని విచారించాలన్నారు. ర్యాగింగ్‌ల నిషేధానికి చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు.

# పాదయాత్ర సభకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలి

*నడిగూడెం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*



ఈ నెల 28న హైద్రాబాద్‌లో జరిగే గ్రామపంచాయితీ సిబ్బంది పాదయాత్ర ముగింపు సభకు వెళ్లేందుకు కార్మికులకు అనుమతి ఇవ్వాలని సిఐ టియు నాయకులు సోమవారం మండల పరిషత్ సూపరింటెండెంట్ సయ్యద్ ఇమామ్‌కు వినతిపత్రం అందజేశారు. సిఐటియు రాష్ట్ర నాయకులు గ్రామపంచాయితీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 300 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించి ముగింపు సభ నిర్వహిస్తున్నందున కార్మికులు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని సిఐటియు మండల అధ్యక్షుడు మల్లెల వెంకన్న డిమాండ్ చేశారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపవద్దని సదరు పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి సిహెచ్. నాగరాజు, శ్రీకాంత్, సుభాని, సుధీర్, రామకృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌సిడి మందుల కిట్‌ల పంపిణీ

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*



మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జీవనశైలి, అసంక్రమిత వ్యాధులకు సంబంధించిన ఎన్‌సిడి మందుల కిట్‌లను ఎంపిపి చింతా కవితా రాధారెడ్డి సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఉచితంగా మందులను నెల నెలా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వైద్యులను సంప్రదించి క్రమం తప్పకుండా మందులు వాడితే రక్తపోటు, చక్కెర వ్యాధిని అదుపులో పెట్టుకోవచ్చున్నారు. డాక్టర్ ధర్మతేజ మాట్లాడుతూ అధిక రక్తపోటు, మధుమేహం నియ ంత్రణలో లేకపోతే కలిగే దుష్పరిణామాలు గుండెపోటు, పక్షవాతం, కంటి చూపు మందగించడం, దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధి, రక్తనాళాలు దెబ్బతినడం జరుగుతుందని తెలిపారు. వైద్యులు సూచించిన మందులను క్రమం తప్పకుండా వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈవో సాంబశివరావు, సూపర్‌వైజర్ సిద్దమ్మ, వైద్య సిబ్బంది విజయ్, కృష్ణ, ఇందిర, రూపారాణి, లక్ష్మీసుధ, గోపమ్మ, సంతోషమ్మ, ప్రమీల, జీవమ్మ, విజయలక్ష్మి, పద్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకందేలా చూడాలి

*మునగాల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలని బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యురాలు నూనె సులోచన అన్నారు. మండలంలోని బరాఖత్‌గూడెం, వెంకట్రాంపురం గ్రామాల్లో సోమవారం ప్రజా గోస – బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా శక్తి కేంద్ర కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లోని పార్టీని బలోపేతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియపరచి జరగబోయే ఎన్నికల్లో బిజెపి గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో ఎన్నో అభివృద్ధి స ంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నందున గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల బిజెపి అధ్యక్షుడు భద్రంరాజు కృష్ణప్రసాద్, శక్తి కేంద్ర ఇంచార్జి బత్తుల కిరణ్, డేరంగుల శ్రీనివాస్, నాగే:కవరరావు, వేముల వీరబాబు, దొంగరి సత్యనారాయణ, మైలారిశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్భాటానికే పరిమితమైన పథకాల అమలు

*నడిగూడెం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఆర్భాటాలకే పరిమితమైందని కోదాడ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కనగాల నారాయణ, జిల్లా వాణిజ్య సెల్ కన్వీనర్ వంటవీటి శ్రీనివాసరావు, మండల శాఖ అధ్యక్షుడు దున్నా సతీష్ అన్నారు. మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో ప్రజా గోస – బిజెపి భరోసా కార్యక్రమంలో భ్రాగంగా సోమవారం శక్తి కేంద్ర కార్నర్ సమావేశంలో వారు మాట్లాడారు. ఎంతో మందికి నేటికీ రేషన్ కార్డులు అందలేదన్నారు. ఆసరా పెన్షన్ల కోసం అర్హులైన వృద్ధులు, విక లాంగులు ఎదురు చూస్తున్నారన్నారు. జరగబోయే ఎని ్నకల్లో టిఆర్‌ఎస్‌ను గద్దె దించి బిజెపికి అవకాశం ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లతీఫ్, పరబ్రహ్మాచారి, బండారు శోభారాణి, సైదులు, రవి, రాముడు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

జర్నలిస్టుల సమస్యలపై నిరంతర ం పోరాటం చేస్తున్నట్లు టియుడబ్ల్యుజె, ఐజెయు జిల్లా అధ్యక్షుడు కోలా నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బంటు కృష్ణయ్య అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లా డారు. యూనియన్ తరపున ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షుడిగా పిడమర్తి గాంధీ, ప్రధాన కార్యదర్శి మురళి, కోశాధికారిగా గంధం రాములను ఎన్నుకున్నట్లు జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గింజల అప్పిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగా 15 మంది యూనియన్‌లో సభ్యత్వం తీసుకున్నారు. జర్నలిస్టులో వార్తా సేకరణలో అనునిత్యం ప్రజాక్షేత్రంలో శ్రమి స్తున్నారన్నారు. యూనియన్ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల ్లం వెంకటేశ్వర్లు, దయాకర్‌రెడ్డి, మల్లిఖార్జునరావు, బాదె రాము, హరినాధ్, రాంబాబు, బ్రహ్మం, వెంకన్న, కొత్త సభ్యులు లావుడ్యా రమేష్, మోహన్, పగడాల వాసు, పడిశాల నాగరాజు, చలిగంటి దామోదర్, మార్కాపుడి సంపత్, పురంశెట్టి వేణు, పల్లపు శ్రీను, నాగేశ్వరరావు, వెలిశాల శ్రీను, దశరధ్‌రెడ్డి, సత్యం తదితరులు పాల్గొన్నారు.



# ర్యాగింగ్‌పై విద్యార్థులు ఉద్యమించాలి

*నడిగూడెం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*



కళాశాలల్లో జరుగుతున్న ర్యాగింగ్‌ను నిరోధించడానికి విద్యార్థులు ఉద్యమించాలని కరివిరాల సర్పంచ్ గుర్రం నీలిమా గాంధీ అన్నారు. కరివిరాల మోడల్ స్కూల్‌లో సోమవారం జెఎసి ఆధ్వర్యంలో ర్యాగింగ్‌పై యుద్ధం అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కాకతీయ వైద్య కళాశాల విద్యార్థి ప్రీతి మృతి పట్ల ఆమె సంతాపం తెలిపారు. ప్రీతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షరీఫ్, జెఎసి మండల కన్వీనర్ సుధీర్, ఉపాధ్యాయులు వీరబాబు, రామకృష్ణ, భాగ్యలక్ష్మి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలకు వ్యతిరేకంగా నిరసన

*నడిగూడెం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*



కేంద్ర బడ్జెట్‌కు, విద్యుత్ కోతలకు వ్యతిరేకంగా స్థానికంగా సోమవారం సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. మండల సిపిఎం కార్యదర్శి బెల్ల ంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతు వ్యతిరేక బడ్జెట్ అన్నారు. విద్యుత్ కోతలు, ఆటోమెటిక్ స్టార్టర్ల తొలగింపు, మోటార్లకు మీటర్లు పెట్టాలనే నిర్ణయం సరైంది కాదన్నారు. స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలన్నారు. విద్యుత్ కోతలను ఎత్తివేయకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న, రైతు సంఘం నాయకులు బీరవెల్లి సీతారాంరెడ్డి, వెంకటేశ్వర్లు, రమేష్, వెంకన్న, జగన్, బాలయ్య, బాబు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

*మునగాల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*



కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక చట్టాలను వ్యతిరేకించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతు వ్యతిరేక బడ్జెట్ అన్నారు. విద్యుత్ కోతలు, ఆటోమోటిక్ స్టార్టర్ల తొలగింపు, మోటార్లకు మీటర్లు పెట్టాలనే నిర్ణయం సరైంది కాదన్నారు. స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలన్నారు. విద్యుత్ కోతలను ఎత్తివేయకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో మోదీని గద్దె దిపి భారత లౌకిక గణతంత్ర రాజ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో చందా చంద్రయ్య, సైదా, బచ్చలకూర స్వరాజ్యం, నందిగామ సైదులు, గడ్డం వినోద్, కిన్నెర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ఫ్యాన్లు బహుకరణ

*నడిగూడెం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*



మండలంలోని కాగిత రామచంద్రాపురం ఉన్నత పాఠశాలకు దాత ముందుకు వచ్చి సోమవారం ఐదు ఫ్యాన్లు బహుకరించారు. పిఎసిఎస్ చైర్మన్ గోసుల రాజేష్ ఫ్యాన్లను అందజేశారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు దాతను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఇమామ్ సాహెబ్, సీఈవో శ్రీనివాస్, సింగిల్‌విండో డైరెక్టర్ మల్లిఖార్జున్, సైదా, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్ ఆధ్వర్యంలో ఐదు రోజుల సాఫ్ట్ స్కిల్స్ శిక్షణా తరగతులు

*అనంతగిరి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

స్థానిక అనురాగ్ ఫార్మసీ కళాశాలలో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు సోమవారం నుండి ఐదు రోజుల పాటు టాస్క్ ఆధ్వర్యంలో సాఫ్ట్ స్కిల్స్ పై శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు టాస్ క్ ప్రతినిధి హరీష్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. చిన్నఈశ్వరయ్యలు తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా సృజనా త్మక నైపుణ్యం, ఇంటర్వ్యూ స్కిల్స్, బృంద చర్చ నైపుణ్యాలు, బాడీ లాంగ్వేజ్, ప్రజంటేషన్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ నైపుణ్యాలు తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని దీని ద్వారా ఉద్యోగ నియామక, పోటీ పరీక్షల్లో సునాయాసంగా విజయం సాధించ గలరన్నారు. ఈ శిక్షణా తరగతులను కళాశాల టిపివో విద్యాసాగర్ పర్యవేక్షిస్తున్నారు.

## ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలి

*కోదాడ టౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

మెడికో ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు భూక్యా కోట్యానాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ విద్యార్థి సైఫ్ ర్యాగింగ్ పేరుతో వేధించడంతోనే ప్రీతి మృతి చెందిందన్నారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రీతి కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గాలి శ్రీనివాస్‌నాయుడు, ఏపూరి రాజు మాదిగ, బర్మావత్ రాజునాయక్, భూక్యా రవినాయక్ పాల్గొన్నారు.

# పేద ప్రజల అరోగ్య భద్రతకు భరోసా సీఎంఆర్ఎఫ్ః ఎమ్మెల్యే

*హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 27ః*



పేద ప్రజల అరోగ్య భద్రతకు సీఎంఆర్ఎఫ్ భరోసాగా ఉందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. సోమవారం హాలియాలోని ఎమ్మెల్యే కాన్యంపు కార్యాలయంలో గుర్రంపోడు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 22 మంది లబ్దిదారులకు 14,45,500 రూపాయల విలు వల గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాజకీయాలకతీతంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో బొల్లారం సర్పంచ్ నర్సింహా, ఎంపీ టీసీలు చంద్రమౌళి, శేఖర్‌రెడ్డి, పూల సహదేవ్, కామర్ల రాములు, వెలుగు శంకర్, నిమ్మళ్లి రామలింగం, శివర్ల శ్రీను, శివర్ల రామలింగం, నగేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ పార్టీలో చేరికః**

తిరుమలగిరి మండలం చింతలపాలెం గ్రామానికి పలువురు కాంగ్రెస్ నాయకులు హాలియాలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే భగత్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ గుండాల రవి, మండాది నాగయ్య, ఈడ్డుల నారాయణ, బొజ్జ హుస్సేన్, ఈడ్డుల రామయ్య, బిక్షనాయక్, పెద్దమాము కాషయ్య, తిరుమల్, బూడిద హరికృష్ణ, పగడాల పెద్దిరాజు, రమేష్, భానురాథోడ్, జటావత్ దేవుడు కిషన్‌నాయక్, శంకర్‌నాయక్, రాంసింగ్, రవి, కొండలు, కోటయ్య, కాశయ్య, నాగరాజు, రామయ్య, మల్లీఖార్జున్, కొండలు, హాతిరాం, బిచ్చనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

*కోదాడ టౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*



కేంద్ర బడ్జెట్‌ను, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక చట్టాలను వ్యతిరేకించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మిట్టగణుపుల ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో సోమవారం సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సిపిఎం కార్యాలయం నుండి రాజీవ్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతు వ్యతిరేక బడ్జెట్ అన్నారు. విద్యుత్ కోతలు, ఆటోమోటిక్ స్టార్టర్ల తొలగింపు, మోటార్లకు మీటర్లు పెట్టాలనే నిర్ణయం సరైంది కాదన్నారు. స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలన్నారు. విద్యుత్ కోతలను ఎత్తివేయకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, జానీ, నవీన్, నాగరాజు, సుధాకర్, నాగయ్య, కులాచారి, నరసింహారావు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

*హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 27ః*



పదవ తరగతిలో ప్రణాళిక బద్ధమైన కృషితో ఉత్తమ ఫలితాలు సాధించాలని అనుముల మండలం చింతగూడెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్బిరెడ్డి వేమారెడ్డి అన్నారు. సోమవారం కస్తూరి పౌండేషన్ వారు పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు అధ్యయన సామాగ్రిని పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కస్తూరి పౌండేషన్ వంటి స్వచ్ఛంధ సంస్థలు విద్యార్థుల సంక్షేమం కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు చిలకరాజ శ్రీనివాస్, మహేష్, రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు గడ్డం శ్యాంప్రసాద్, యం.డీ పాషా, పురం వెంకటయ్య, సాగర్ల సత్తయ్య, పేర్ల వెంకటేశ్వర్లు, లింగయ్య, శ్రీనివాస్, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## ప్రీతి అత్మహత్యకు కారకుడైన సైఫ్‌ను ఉరితీయాలి

*హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 27ః*



మెడికో విద్యార్థిని ప్రీతి అత్మహత్యకు కారకుడైన సైఫ్‌ను బహిరంగంగా ఉరితీయాలని ఏబీఎస్ఎస్ నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షులు కేతావత్ బిక్షనాయక్ డిమాండ్ చేశారు. సోమవారం హాలియాలో ఏబీ ఎస్ఎస్ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్‌లో ఇలాంటి జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని కళాశాలలో యాంటీ ర్యాగింగ్ నిరోధక కమిటీలు వేయాలన్నారు. ఫిర్యాదు చేసినా పట్టించుకోని కాకతీయ మెడికల్ కళాశాల, డైరెక్టర్, ప్రిన్సిపాల్‌లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రీతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 50 లక్షలు ఇచ్చి అన్ని విధాలుగా అదుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జటావత్ రవినాయక్, శ్రీకర్‌నాయక్ ఇస్లావత్ బాలునాయక్, మల్లీఖార్జున్‌నాయక్, దేపావత్ ప్రసాద్‌నాయక్, జటావత్ జవహర్‌నాయక్, రవినాయక్, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కూచిపూడి గ్రామ వాసికి కరాటేలో బ్లాక్ బెల్ట్

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*



మండల పరిధిలోని కూచిపూడి గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ శెట్టి సురేష్‌నాయుడు కుమారుడు శెట్టి శ్రీ మణికంఠ ఆదివారం వరంగల్‌లో నిర్వహించిన నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్‌లో పాల్గొని ప్రతిభ కనబర్చి జాతీయ కరాటే అకాడమీ చైర్మన్ సుమన్ చేతుల మీదుగా కరాటే బ్లాక్ బెల్ట్, సర్టిఫికెట్‌ను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కరాటే ట్రైనర్ క్రాంతి, సర్పంచ్ శెట్టి సురేష్‌నాయుడు, ఆకుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రూ. 25 వేలు విరాళం

*నడిగూడెం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికి గాను దాత ముందుకు వచ్చి సోమవారం విరాళం ప్రకటించారు. మండలంలోని చాకిరాల గ్రామానికి చెందిన రాంపల్లి వెంకటేశ్వర్లు సుజాత దంపతులు, వారి కుమారుడు సతీష్‌గౌడ్ మమత దంపతులు రూ. 25 వేలు విరాళంగా అందజేసినట్లు ట్రస్టు అధ్యక్షుడు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య తెలిపారు. దాతలను ఈ సందర్భంగా అభినందించారు.



# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నుల పంపిణీ

మునుగోడు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



ఇండిపెండెంట్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మునుగోడు బీసీ గురుకుల పాఠశాల, ప్రైవేట్ పాఠశాలల్లో సోమవారం పదవ తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా ఐఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు రవితేజ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని, మంచి ర్యాంకులు సాధించాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యసరాని సత్య నారాయణ, నియోజకవర్గ ఇంచార్జి పులకరం శివ, నియోజకవర్గ అధ్యక్షుడు రాపోలు నరేష్, బొజ్జ చంద్రశేఖర్, మండల ఉపాధ్యక్షుడు అనిల్‌కుమార్, ఐఎస్ఓ నాయకులు సరికొండ బాలస్వామి, ఎండి రాపోలు నవీన్, మహేష్ తదితరులు

# చర్ల గౌరారంలో విషాదం

కనగల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మండల పరిధిలోని చర్లగౌరారంలో సోమవారం విషాదం చోటుచేసుకుంది. ఎంపీపీ కరీంపాషా సోదరుడైన నయీం కుమారుడు ఎస్‌కె ఇమ్రాన్ నల్లగొండలోని ప్రైవేట్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. ఆదివారం మధ్యాహ్న సమయంలో మిత్రులతో కలిసి పక్కనే ఉన్న డి-37 ఎఎమ్మార్పీ కాలువలో ఈతకు వెళ్లి గల్లంతు అయినట్లు స్థానికులు చెబుతున్నారు. సోమవార ం ఉదయం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి డి-37 వద్ద గాలింపు చర్యలను పర్యవేక్షించారు. పోలీసులు, గ్రామస్తులు గాలింపు చర్యలు చేపట్టగా చింతబావిగూడెం వద్ద ఇమ్రాన్ మృతదేహం లభించినట్లు తెలిపారు. కాగా మృతిపై తమకు అనుమానం ఉన్నట్లు మృతుని బంధువులు తెలియజేశారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు, విచారణ అనంతరం వాస్తవ విషయాలు బయటకు వస్తుందని వన్‌టౌన్ సిఐ తెలియజేశారు.

# ప్రజా ప్రతినిధులు, అధికారులు మండల అభివృద్ధికి కృషి చేయాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో మండల అభివృద్ధికి సహకరించాలని ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంగా పనిచేసి మండల అభివృద్ధికి, మండల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో 9 సంవత్సరాలు పూర్తయిన అర్హులకు రేషన్ కార్డులు ఇవ్వడం లేదని వీరారెడ్డి పల్లి ఎంపిటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. అధికారులు వివిధ శాఖల ప్రగతి నివేదికలను వినిపించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహదేవుని శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, ఎంపీడీఓ మానె ఉమాదేవి, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, పలుగుల నవీన్‌కుమార్, గిద్దె కరుణాకర్, మోహన్ బాబు, బోరెడ్డి వనజ హనుమంత రెడ్డి, ప్రతిభ రాజేష్, బోళ్ల కనకలక్ష్మి, కోమటిరెడ్డి సంతోష్, కో ఆప్షన్ రహమత్, సర్పంచులు వంగరి లావణ్య, నాంసాని సత్యనారాయణ, ఇమ్మడి మల్లప్ప, సురేష్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ ఇన్నారెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో శరవేగంగా అభివృద్ధి పనులు

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త




వేసవి కాలం ప్రారంభమైన నేపథ్యంలో పట్టణంలో తాగు నీటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని పట్టణంలో తాగు నీటికి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. మెజార్టీ కౌన్సిలర్లు తాగు నీరు, విద్యుత్ కోతలు, వీధి లైట్ల ఏర్పాటు, పార్కుల అభివృద్ధి, కుక్కల నివారణ, పందుల తొలగింపుపై అధికారులను ప్రశ్నించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ మందడి సైదిరెడ్డి అధ్యక్షతన జరిగిన సాధారణ సమావేశంలో పలువురు సభ్యులు మాట్లాడుతూ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో అభివృద్ధి పనులు జరిగినా వార్డులలో అభివృద్ధి పనులు జరగడం లేదని ఆరోపించారు. వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్ మాట్లాడుతూ రామగిరి నుండి ట్రాక్టర్ వరకు నడుస్తున్న ప్యాచ్‌వర్క్‌ల వద్ద దుమ్ము ధూళితో పట్టణ, వార్డు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. చేసే పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పట్టణంలోని నిరుపేదలకు అందిస్తున్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల దరఖాస్తు గడువును మరో మూడు రోజులు పెంచాలని సభాముఖంగా కోరారు. బిజెపి ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలో మాస్టర్ ప్లాన్ అస్తవ్యస్తంగా ఉందని, దీనిపై స్పష్టత ఇవ్వాలన్నారు. పట్టణంలో చనిపోయిన వారి దహన సంస్కారాల నిర్వహణకు స్మశానవాటికల్లో రూ. 25 వేల వరకు డిమాండ్ చేస్తున్నారని దానిని రూ. 10 వేలకు ప్యాకేజీలాగా అధికారులు కేటాయించాలన్నారు. ఎన్‌జి కళాశాలలో ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్ వారానికొకసారి నీరు కొట్టించాలని లేకుంటే వేసవిలో చెడిపోయే పరిస్థితి ఉందన్నారు. మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా కెసిఆర్ సారథ్యంలో పట్టణ అభివృద్ధి పనులు శరవేగంగా నడుస్తున్నాయని, పట్టణంలో ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు చేపడతామన్నారు. పట్టణంలో జరిగిన అభివృద్ధి పనులనూ వచ్చే నెలలో మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా అభివృద్ధి పనులు ప్రారంభం జరుగుతుందన్నారు. మరో ఆరు నెలల్లో ఐటి హబ్ పనులు పూర్తి చేసుకోవడం జరుగుతుందన్నారు. మెడికల్ కాలేజి పనులు నిర్మాణంలో ఉన్నాయని, రైతుబజారు, ఇంట గ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాలు, వైకుంఠదామాలు, అర్బన్ పార్కు, పానగల్ బైపాస్ పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. త్వరలోనే మర్రిగూడ బైపాస్ ఫ్లైవర్ పనులు చేపడతామన్నారు. పట్టణంలో కుక్కల సమస్య ఎక్కడ ఉన్నా సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ కెవి రమణాచారి, కోఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను ఆదుకోవడమే కస్తూరి ఫౌండేషన్ లక్ష్యం

నిడమనూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త




ప్రభుత్వ పాఠశాలలను ఆదుకోవడమే కస్తూరి ఫౌండేషన్ లక్ష్యమని కస్తూరి ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ముకుందాపురం, నారమ్మగూడెం, నిడమనూరు, ఎర్రబెల్లి, ముప్పారం, ఊట్కూరు, రాజన్నగూడెం, తుమ్మడం గ్రామాలోల్లని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదివే పదవ తరగతి విద్యార్థులకు రాబోయే వార్షిక పరీక్షల దృష్ట్యా కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ సహకారంతో రూపొందించిన స్టడీ మెటీరియల్, మాదిరి ప్రశ్నాపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో బాలు నాయక్, ఫౌండేషన్ సభ్యులు మెండె వెంకట్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థుల కోసమే కస్తూరి ఫౌండేషన్ పనిచేస్తుందన్నారు. ఫౌండేషన్ సహకారంతో ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని వందల ప్రభుత్వ పాఠశాలలను మరమ్మత్తులు చేసి మౌళిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని రాబోయే వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అదే మా కస్తూరి ఫౌండేషన్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఎలకపల్లి మహేష్, సమ్మిడి నవీన్‌రెడ్డి, రామకృష్ణ, జహంగీర్, ప్రధానోపాధ్యాయులు బాబూరావు, శంకరయ్య, శ్రీనివాస్, నరసింహ, నర్సి రెడ్డి, రవినాయక్, ఉపాధ్యాయులు లాలునాయక్, శ్రీదేవి, సురేందర్‌రెడ్డి, సత్యనారాయణ, నక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల గ్రీవెన్స్‌డేతో బాధితులకు సత్వర న్యాయం

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్‌డేలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఫిర్యాదుదారులు వివిధ సమస్యలపై వచ్చిన దాదాపు 30 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కె. అపూర్వరావు స్వీకరించి బాధితుల సమస్యలపై సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడి బాధితులకు న్యాయం జరిగే విధంగా చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చేయాలన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. భూ సమస్యలు, భార్యాభర్తలపై ఫిర్యాదులు రావడం జరిగిందన్నారు. ఏదైనా సివిల్ వివాదాలకు సంబంధించినవి కోర్టులోనే పరిష్కరించుకోవాల్సిందిగా సూచించారు. అధికారులు సమస్యలపై సంబంధిత ఫీల్డ్‌కి వెళ్లి పరిశీలించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చేయాలని, చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.

# ధ్వజస్తంభం ఏర్పాటుకు భారీ విరాళం ఇచ్చిన పిల్లి రామరాజు యాదవ్

కనగల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మండల పరిధిలోని బోయినపల్లి గ్రామంలో పునర్నిర్మిస్తున్న రామాలయంలో ధ్వజస్తంభానికి బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ వార్డు కౌన్సిలర్ పిల్లి రామరాజు యాదవ్ సోమవారం రూ. 1,00,116 విరాళాన్ని గ్రామ పెద్దల సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి యెరెడ్ల సరస్వతి సుధాకర్‌రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ వేముల యాదయ్య, కేసాని సంజీవరెడ్డి, నూనె సైదులు, భీమనగోని సైదులు, కన్నెబోయిన వెంకన్న, నూనె రవీందర్, మాజీ ఉపసర్పంచ్ గోవింద్, వార్డు సభ్యులు మండలి లింగయ్య, పర్సనబోయిన వెంకన్న, పన్నాల లింగయ్య, జెట్టి శంకర్, యూత్ అధ్యక్షులు భీమనబోయిన నవీన్, జెట్టి రామలింగం, వంపు ప్రవీణ్, మండల బిఆర్ఎస్ ప్రచార కార్యదర్శి మండలి పరమేష్, యాదవం సంఘం అధ్యక్షుడు ఏటెల్లి సైదులు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల విద్యార్థుల కోసం మోటార్‌ను అందించిన లయన్స్ క్లబ్

నిడమనూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల దాహార్తిని తీర్చడ ం కోసం సుమారు రూ. 20 వేలు విలువ గల సిఆర్‌పి పంపు, స్టార్టర్‌ను మండల కేంద్రానికి చెందిన పోలా ఈశ్వరయ్య జ్ఞాపకార్థం ఆయన కుమార్తెలు, అల్లుళ్ల సహకారంతో సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ నిడమనూరు వారి ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ రంజితకు అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చార్టర్ అధ్యక్షులు నేతాని వెంకటేశ్వర్లు, డిసి మెంబర్స్ అంకతి సత్యం, పాంపాటి శ్రీనివాసులు, మేరుగు మధు, కాసోజు తిరుపతయ్య, వంక బ్రహ్మన్న, అధ్యాపకులు పాల్గొన్నారు.

# విద్యాలయాలను గొప్పగా తీర్చి దిద్దుతున్న ప్రభుత్వం

తుర్కపల్లి ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలను గొప్పగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతోనే మన ఊరు మనబడి కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గుంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలను అందంగా తీర్చి దిద్దినందుకు అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో బడి గుడితో సమానమని కేసీఆర్ గుర్తించి స్కూలు అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 751 పాఠశాలలు ఉన్నాయని అందులో మొదటి విడతగా 250 పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమాన్ని



నిర్వహిస్తున్నట్లు మిగతా పాఠశాలలో రెండవ, మూడవ విడతల్లో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు, గ్రామానికి, మండలానికి మంచి పేరు తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్, వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జీనుకాల శ్యాంసుందర్, ఎంఈఓ జంగిటి కృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, ఎంపీటీసలు బోరెడ్డి వనజ హనుమంత రెడ్డి, గిద్దె కరుణాకర్, కోమటిరెడ్డి సంతోష్, బోళ్ల సత్యలక్ష్మి, ప్రతిభ రాజేష్, ఎంపీడీవో మానే ఉమాదేవి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఎస్ఎంసి చైర్మన్ లక్ష్మీ జాంగిర్, హెచ్ఎం మదన్మోహన్, సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, ఉపసర్పంచ్ తలారి హేమలత శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జలాల్‌పురంలో లేక్ వ్యూ పార్క్‌ను ప్రారంభించిన జడ్పీచైర్మన్ సందీప్‌రెడ్డి

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :

భూధాన్ పోచంపల్లి మండలం జలాల్పుర్ గ్రామంలో లేక్ వ్యూ పార్క్‌ను జడ్పీవైస్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి సోమవారం ప్రారంభోత్సవం చేశారు. పార్కులోని ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ ప్లే గ్రౌండ్, ధ్యాన పార్క్, లేక్ వ్యూ పాయింట్‌లకు రిబ్బన్ కట్ చేశారు. ప్రతినిధులు అధికారులు అందరూ పార్కులోని సౌకర్యాలను, సుందరీకరణను చూసి సంతోషపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. పోచంపల్లికి నిత్యం పర్యాటకులు వచ్చి వెళ్తూ ఉంటారు కాబట్టి వారికి మరింత ఆహ్లాదకర వాతావరణం కలిగేందుకు రూ.30 లక్షలతో ఈ పార్కును కలెక్టర్ పమేలా సత్పరి ప్రజలకు ఉపయోగపడేవిధంగా బాగా డిజైన్ చేశారని అభినందించారు. కలెక్టర్ సూచన మేరకు పార్కు



పక్కనే ఉన్న చెరువు మధ్యలోకి పర్యాటకులు వెళ్ళి మరిత ఆహ్లాదాన్ని పొందేందుకు కేబుల్ వే బ్రిడ్జితో ఒక హట్‌ను నిర్మించి, దానిపై సోలార్ పానెల్‌ను పెట్టి అందమైన లైటింగ్‌తో ప్రతి ఒక్కరిని ఆకర్షించే విధంగా తీర్చిదిద్దాలని, సరిపడా నిధులను మంజూరు చేస్తానని, అలాగే ప్రపంచ వ్యాప్తంగా పర్యాటకుల దృష్టిని ఆకర్షిస్తున్న భూదాన్‌పోచంపల్లిని మరింత సుందరంగా ఆకర్షణీయంగా తీర్చిదిదేనందుకు తెలంగాణ ప్రభుత్వం నేక సుందర పార్కులను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ, ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్‌యాదవ్, సర్పంచ్ పర్నే రజిత మల్లారెడ్డి, పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, ఎమ్మార్వో వీరబాబు, ఎంపీడీవో ఏ.బాలశంకర్, ఆర్.ఐ. వెంకటర్‌రెడ్డి, మండల, గ్రామ ప్రజాప్రతినిధుల తదితరులు పాల్గొన్నారు.

# సైఫ్‌ను కఠినంగా శిక్షించాలి



మోత్కూరు, ప్రభాతవార్త :

వరంగల్ జిల్లా కేంద్రమైన కాకతీయ మెడికల్ కళాశాలలో ప్రీతి అనే విద్యార్థిని ర్యాగింగ్ భూతంలో వేధించిన ఆ కళాశాల సీనియర్ విద్యార్థి సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు గడ్డం నర్సింహా, బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపన అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మోత్కూరులో ప్రీతి అకాల మృతి పట్ల బీసీ యువజన సంఘం, బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో స్థానిక శ్రీకాంత్ (బాబు జగ్జీవన్) చౌరస్తా వద్ద ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేసి అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా నర్సింహా, శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ..

రాష్ట్రంలో విద్యార్థిని, మహిళలపై రోజురోజుకు వేధింపులకు గుర్తిచేస్తూ వారి మరణానికి కారణమైన వ్యక్తులను (దోషులను) శిక్షించడంలో ప్రభుత్వం పూర్తి విఫలమైందని ఆరోపించారు. వైద్య విద్యార్థిని ప్రీతి తన చిన్నప్పటి నుంచే విద్యతో ముందుండి ఓ కామాంధుడి చేతిలో అకాల మృతిచెందడం అత్యంత బాధ్యకరమైన విషయం అన్నారు. గిరిజన బిడ్డ అయినా ప్రీతి కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా, ఆ కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు 3 ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో విద్యార్థినిలపై చిన్నారులతో పాటు మహిళలపై ఇలాంటి వేధింపులు గురి చేసే వారిపై ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా, స్థాయి నాయకులు గుండగోని రామచంద్రుగౌడ్, బుయ్యని రాజు, సజ్జనం మనోహర్, కారుపోతుల వెంకన్న, నిమ్మల శ్రీనివాస్ యాదవ్, ఉయ్యాల అంజయ్య, బుర్ర యాదవ్, బొడ్డుపల్లి మైసయ్య, ఎర్రబెల్లి యాదయ్య, చెడే ప్రవీణ్, బీసు యాదగిరి, మొరిగాల రాజయ్య, తోట్ల యాదగిరి, బండెల రవి, బుర్ర నర్సయ్య, బుంగపట్ల లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలంలోని పడాల ముత్యాలు మెమోరియల్ హైస్కూల్‌లోని విద్యార్థులు యాదాద్రి-భువనగిరి డిస్ట్రిక్ లెవెల్‌లో జనగామలోని సన్ మారియో స్కూల్‌లో విశ్వం ఏడుటెచ్ సొల్యూషన్ వారు నిర్వహించినటువంటి పోటీ పరీక్షల్లో భాగంగా వేదిక్ మథ్యస్‌లో డిస్టిక్ ఒకటవ బహుమతి జి.మణికంఠ, మథ్యస్‌లో డిస్ట్రిక్ మూడవ బహుమతిని భవ్యశ్రీ బహుమతులు సాధించడం పట్ల కరస్పాండెంట్ పడాల శ్రీనివాస్ విద్యార్థులను అభినందించారు. వీరు వచ్చే నెల హైదరాబాద్‌లో జరిగే స్టేట్ లెవెల్ పోటీ పరీక్షలలో పాఠశాల తరుపున పాలుపంచుకుంటారని అన్నారు అనంతరం బహుమతులు ప్రధానం చేశారు. దానితో పాటుగా పిల్లల ప్రతిభను గుర్తిస్తూ వారికి మంచి భవిష్యత్తు ఉందని తల్లిదండ్రులు కూడా పిల్లలను ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జంగిటి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మండలంలో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

తుర్కపల్లి ప్రభాతవార్త:



ఎస్‌టిఎస్‌పి స్ ప్లాన్ ద్వారా మండలంలోని లింకు రోడ్లన్ని నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సోమవారం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భువనగిరి, జగదేవపూర్ రోడ్డు ద్వారా వెళ్లే దేవుడి తండా, ములకలపల్లి, గంగార తండా, గొల్లగూడెం వరకు నాలుగు కిలోమీటర్ల వరకు రూ.3కోట 60లక్షలు, మల్కాపూర్ నుంచి పొట్టి మరి తండా, చిన్న లక్ష్మాపూర్ వరకు మూడు కిలోమీటరులన రూ.2 కోట్ల 60 లక్షలు, కోనాపూర్ నుంచి దయ్యం మండ వరకు రెండు కిలోమీర్లు రూ.2కోట్ల 50లక్షలు నిధులు మంజూరు అయ్యాయని, త్వరలో నిర్మాణానికి మార్చిలో టెండర్లు ఉంటాయని అన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా తండాల లింకు రోడ్లన్నీ పూర్తయితాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బికునాయక, ఎంపీపీ భూక్య సుశీల రవీందర్‌నాయక్, ఎంపీటీసలు గిద్దె కరుణాకర్, పులుగుల నవీన్‌కుమార్, కోమటిరెడ్డి సంతోషభాస్కర్‌రెడ్డి, ప్రతిభ రాజేష్, సింగిల్ విండో చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, సర్పంచులు నామసాని సత్యనారాయణ, ఇమ్మడి మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# వసతులు కల్పించి గృహ ప్రవేశాలు జారీ చేయాలి

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



ఆత్మకూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన డబుల్‌బెడ్‌రూం ఇళ్ళ కేటాయింపు లక్కిడ్రా గ్రామ సభ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జన్నాయికోడే నగేష్ పాల్గొని మాట్లాడుతూ .. త్వరలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి చేతులమీదుగా డబుల్‌బెడ్‌రూం ఇళ్ల ప్రారంభోత్సవం చేసుకోవడం శుభపరిణామం అయినప్పటికి అక్కడ అస్తవ్యస్తంగా నిలిచిన డ్రైనేజీ పనులు, నీటి సరఫరా, విద్యుత్ సరఫరా, సీసీ రోడ్లు పూర్తి చేసి లబ్ధిదారుల గృహ ప్రవేశాలు చేపట్టాలని కోరారు. అనంతరం తహసిల్దార్ జయమ్మ మాట్లాడుతూ .. ప్రభుత్వ ఆదేశానుసారం లబ్ధిదారులకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయించడం జరుగుతుందని, మార్చి 1 బుధవారం రోజున ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి చేతులమీదుగా డబుల్‌బెడ్‌రూం ఇండ్ల గృహప్రవేశాలు చేయించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, ఉపసర్పంచ్ దొంతరబోయిన నవ్యభాస్కర్, పంచాయతీ కార్యదర్శి పెడెం నవీన్, మాజీ సర్పంచ్‌లు బీసు చందర్‌గౌడ్, యాస లక్ష్మారెడ్డి, వార్డు సభ్యులు యాస వెంకట్‌రెడ్డి, బొబ్బల అంజిరెడ్డి, కోరేమల్లేశం, నాయకులు యాస ఇంద్రారెడ్డి, కోరె భిక్షపతి, పోతగాని మల్లేశం, ఎద్దు వెంకటేశ్వర్లు, నాతి రాజు, తహసిల్దార్ కార్యాలయం అధికారులు సీనియర్ అసిస్టెంట్ పాండు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రీతి మృతికి కారకులను శిక్షించాలంటూ పాఠశాలలు బంద్

ఆత్మకూరు (ఎం), ప్రభాతవార్త :

ఆత్మకూరు (ఎం) మండల పరిధిలోని బిజేవైఎం ఆధ్వర్యంలో వైద్య విద్యార్థిని డాక్టర్ ధారావత్ ప్రీతినాయక్‌పై ర్యాగింగ్ చేసిన విద్యార్థులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలను బంద్ చేస్తూ ప్రీతికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గజరాజు కాశీనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు రాకడికి మచ్చ గిరి, బూత్ అధ్యక్షులు మజ్జిగ నరేష్, బిజేవైఎం జిల్లా ప్రతినిధి పంజాల వివేకానంద, మెరుగు తరుణ్, బంగారు సాయి, మాండ్ర వినయ్, కసరబోయిన శంకర్, లోడి మహేష్, మలుగు సిద్ధు, సూర్యప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## మూడు రోజుల సమ్మెను జయప్రదం చేయండి

### సీఐటియు జిల్లా కమిటీ సభ్యులు రణపంగకృష్ణ

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

మార్చి 1,2,3 వ తేదీల్లో అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని మూడు రోజులపాటు నిర్వహించనున్న సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు రణపంగకృష్ణ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం మండలంలోని వివిధ ఐసీడీఎస్ కేంద్రాలలో కరపత్రాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్య చదివిన వారికి ఇతర ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని డబల్ బెడ్‌రూం ఇండ్లు కట్టిస్తామని ఇక అనేక హామీలను ఇచ్చి ఇవేమీ అమలు చేయకపోగా అంగన్వాడి ఉద్యోగులు అయినందుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను రద్దు చేశారని, తర్వాత 2021లో అసెంబ్లీ సమావేశంలో అంగన్వాడి ఉద్యోగులకు 30శాతం పీఆర్పీ వర్తింప చేస్తామని ప్రకటించారని దీంతో పర్మినెంట్ ఉద్యోగాలు అవుతాయని ఆశ పడ్డవారి ఆశలను ఓమ్ము చేసిందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉద్యోగులు దుర్గాదేవి, ఉర్మిల, విజయ, సరిత, ప్రజాసంఘాల నాయకులు గుంట వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన చిన్నారుల వేషధారణ

### ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:



మండల పరిధిలోని లింగాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రాములు, ఎస్ఎంసీ చైర్మన్ నర్సయ్య, ఉపాధ్యాయులు సుదర్శన్, గోవిందు శ్రీనివాస్‌రెడ్డి, జ్యోతిర్మయిలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రీతి మృతికి కారకులైనవారిని కఠినంగా శిక్షించాలి

దేవరకొండ,ఫిబ్రవరి27, ప్రభాతవార్త:



ప్రీతి మృతికి కారకులైన నిందితుడిని కఠినంగా శిక్షించాలని యువజన విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.సోమవారం దేవరకొండ పట్టణంలోని బస్టాండ్‌వద్ద కోదాడ జడ్చర్ల రహదారిపై విద్యార్థి సంఘాలు రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకతీయ వైద్య కళాశాలలో గాంధీ స్మారక ఆసుపత్రిలో శిక్షణ పొందుతున్న ప్రితిని సీనియర్ విద్యార్థి సైఫ్ వేధింపులకు గురి చేయడంతో ప్రీతి ఆత్మహత్య చేసుకున్నదని తెలిపారు. ప్రీతి మృతిపై ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు.బాధితురాలు పిర్యాదు చేసిన వెంటనే ప్రభుత్వఅధికారులు స్పందించి ఉంటే ఈ ధారుణం జరిగిఉండేది కాదని, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ప్రీతి మరణించిందని వారు ఆరోపించారు. మరణానికి కారకుడైన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్, జిల్లా యువజన కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు శ్రీధర్, లంబాడా పోరాట హక్కుల సమితి నాయకులు నాగేశ్వర్‌నాయక్, ఎస్ఎఫ్ఐ నాయకులు లక్ష్మణ్,బుడిగ వెంకటేశ్, యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఒంగూరి వెంకటేశ్వర్లు, జివిఎస్ నాయకులు మల్లేష్ నాయక్, రమ్మినాయక్, రాజు నాయక్, వైఎస్సార్ టిపి నాయకులు సిరాజ్‌ఖాన్, అర్జున్,బాలాజి , విద్యార్థులు ,తదితరులు ,పాల్గొన్నారు.

## వెంకటరాజు మృతి పార్టీకి తీరని లోటు

### - జూలకంటి రంగారెడ్డి

హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



బొల్లేపల్లి వెంకటరాజు మృతి సిపిఎం పార్టీకి తీరని లోటని సిపిఎంపార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటిరంగారెడ్డి అన్నారు. సోమవారం మండలపరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో వెంకటరాజు పార్థీవదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వెంకటరాజు అంతిమ యాత్రలో పాల్గొని మాట్లాడారు. వెంకటరాజుఈ ప్రాంతంలో జరిగిన పలు ప్రజా పోరాటాల్లో పాల్గొన్నారని అన్నారు. ఈ ప్రాంతంలోపార్టీ విస్తరణకు కృషి చేయడంతోపాటు పలువురిని ప్రజాప్రతినిధులుగా గెలిపించుకోవడంలో ఆయన కృషి మరువలేనిదనా న్నరు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.ప్రభాకర్, టిడబ్ల్యుజెఎస్ రాష్ట్ర కార్యదర్శి బసవపున్నయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు, జిల్లా కమిటి సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు, సిపిఎం మండల కార్యదరి ్శ పోసనబోయిన హుస్సేన్, గ్రామ కార్యదర్శి నర్సింహాచారి, మండల కమిటి సభ్యులు తంగెళ్ల వెంకటచంద్ర, నూకల లక్ష్మినర్సమ్మ, గోపరాజు, శాఖమూరి శేషగిరిరావు, పారుపల్లి శ్రీనివాసరావు,నారాయణరెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూముల అవతవకలపై రీ సర్వే జరపాలంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు

దామరచర్ల ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



పోడు భూముల పట్టాల గుర్తింపు విషయంలో అవతవకలు జరిగాయని సోమవారం మండలంలోని బాలాజీనగర్‌కు చెందిన గిరిజనుడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ఏళ్ల తరబడి పోడు వ్యవసాయం చేసుకుంటున్న తమ బాధలు తీర్చేందుకు ప్రభుత్వం పోడు భూముల రైతులకు పట్టాలిచ్చేందుకు సిద్ధపడిందని దానిలో భాగంగా తమ గ్రామంనుండి 198 మంది రైతులు దరఖాస్తులు చేసుకోగా ఆటవీశాఖ ఏర్పాటు చేసిన కమిటి ఎలాంటి గ్రామసభ నిర్వహించకుండానే ఏకపక్షంగా వ్యవహరించి కొంతమందికి మాత్రమే పట్టాలకు అర్హులుగా గుర్తించారని ఈ అవకతవకలపై క్షేత్రస్థాయిలో రీ సర్వే నిర్వహించి నిజమైన పోడు వ్యవసాయదారులకు పట్టాలు అందజేయాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రాంతికుమార్, రవితేజ, చందు నాయక్, శ్యామ్, రఘు, రమేష్‌నాయక్ తదితరులున్నారు.

## డాక్టర్ ప్రీతి ఆత్మహత్యకు కారణమైన ప్రతి ఒక్కరిని శిక్షించాలి

### - విన్నపం ఒక పోరాటం స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు లీలావతి

హుజూర్‌నగర్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలో జరిగిన సమావేశంలో విన్నపం ఒక పోరాటం స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర వ్యవస్థాపక అధ్య క్షురాలు లీలావతి మాట్లాడుతూ వరంగల్ జిల్లా కాకతీయ మెడికల్ కళాశాలలో వైద్య విద్యలో పిజి మొదటి సంవ త్సరం చదువుతున్న ధరావత్ ప్రీతిని వేధింపులకు గురి చేసి ప్రాణాలు బలి తీసుకున్న సైఫ్‌కు శిక్ష వేయాలని, కా రణమైన ప్రతి ఒక ్కరిపై బెయిల్ రాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి వేధింపులను బయటకు చెప్పుకోలేక ఎంతో మంది విద్యార్థినిల భవిష్యత్‌ను నాశనం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బీమపంగు విజ య, సిహెచ్.పద్మ, నవ్య, షర్మిళ, అఖిల, నాగరాజు, నవీన్, వేంకి, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వెడల్పు పనుల్లో నాణ్యత పాటించాలి

### జిల్లా కలెక్టర్ వెంకట్‌రావు

ఆత్మకూర్‌ఎస్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:



రోడ్డు వెడల్పు పనుల్లో నాణ్యత పాటించాలని నష్టపోయిన వారికి పరిహారం అందజేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు తెలిపారు. సోమవారం దండు మైసమ్మ ఆలయం వద్ద భక్తులకు ఇబ్బందులు లేకుండా వీలైనంత వరకు రోడ్డు వెడల్పు కార్యక్రమం చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు ఆదేశించారు. సోమవారం మండల నెమ్మికల్ దండు మైసమ్మ ఆలయం వద్ద ఆత్మకూర్ మండల కేంద్రంలోని జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులను ఆకస్మికంగా తనికీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు పక్కన ఇల్లు నష్టపోయిన వారికి నష్టపరిహారం చెల్లించి అయినా రోడ్డు వెడల్పు పనులు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, ఆర్‌డీఓ రాజేంద్రకుమార్, డీపీఓ యాదయ్య, తాసిల్దార్ హేమమాలి, డిఎస్‌పీ నాగభూషణం, ఆర్‌అండ్‌బీ ఈఈ యాకుబ్, డిఈ మహిపాల్‌రెడ్డి, ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి, ఏఈ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాల వైఫల్యాలను ఇంటింటికి ప్రచారం చేయాలి

నడిగూడెం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఇంటింటికి ప్రచారం చేసి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని నల్లగొండ ఎంపి, మాజీ టిపిసిసి అధ్యక్షుడు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని రామాపురం గ్రామంలో సోమవారం రాత్రి జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర విజయవంతం అయిందన్నారు. రెండవ విడత జోడో యాత్ర కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు ఆయన పేరొ ్కన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్ర కోదాడలో నేడు ప్రారంభం కానున్నందున పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. పార్టీ రాష్ట్ర ఇంచార్జి మాణిక్‌రావే ఠాక్రే కోదాడలో ఈ యాత్రను ప్రారంభిస్తారన్నారు. సామాజిక న్యాయమే కాంగ్రెస్ పార్టీ ముందున్న లక్ష్యమన్నారు. పార్టీ కార్యవర్గాల్లో అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు ఏపూరి సుధీర్, గుండు శ్రీనివాస్, మొక్కా భిక్షపతి, రేపాల పురుషోత్ ం, సతీష్, గుర్రం నీలిమా గాంధీ, సోమయ్య, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారావు, రామిరెడ్డి, పుల్లారెడ్డి, కళింగరెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కల్గిన విద్యార్థులకు చేయూత

ఆత్మకూర్‌ఎస్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఏనుబాముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు సోమవారం రిటైర్డ్ ఉపాధ్యాయులు వై. నర్సయ్య స్టడీ మెటీరియల్ అందజేశారు. 10 జీపీ ఏ సాధించిన వారికి కార్పొరేట్ కాలేజీలో సగం పీజుతో అడ్మిషన్ ఇప్పిస్తామని ఇద్దరు విద్యార్థులకు 50 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో ప్రధానో పాధ్యాయులు శ్రీదేవి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ, హామీద్ ఖాన్, గోవర్దన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ మిషన్ రెండో విడత మూడు రోజుల ట్రైనింగ్ శిక్షణ కార్యక్రమం

కేతేపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:





కేతేపల్లి మండలంలో స్వచ్ఛభారత్ మిషన్ రెండో విడత మూడు రోజుల ట్రైనింగ్ శిక్షణ కార్యక్రమం మండల స్థాయిలో మండల ప్రజా పరిషత్తు కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి మండల అధ్యక్షులు శ్రీ పెరుమాళ్ళ శేఖర్ అధ్యక్షతన జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించినారు. స్థానిక సర్పంచ్ జటంగి ముత్తమ్మ మరియు ఎస్‌బియం శంకర్‌బాబు, జిల్లా కోఆర్డినేటర్, మోహినొద్దిన్, ఆర్.నరసింహా చారి, ప్రభాకర్‌రెడ్డిలు శిక్షణ అందించారు. అన్ని గ్రామాలలో ఓడిఎఫ్ ప్లస్, ఈ గ్రామ స్వరాజ్ వెబ్‌సైట్ నందు మరియు గ్రామ పంచాయితీ డెవలప్‌మెంట్ జిపిడిపి ప్రోగ్రాం పారిశుద్ధ్యం, వేస్ట్ మేనేజ్‌మెంట్, గ్రే వాటర్ మేనేజ్‌మెంట్ గ్రామస్థాయిలో ఏవిధంగా నిర్వహించాలని శిక్షణ ఇచ్చారు. ఇట్టి గ్రామ కార్యక్రమానికి గ్రామ సర్పంచులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, విలేజ్ బుక్ కీపర్, సంఘ బంధం అధ్యక్షులు, పంచాయితీ కార్యదర్శులు మరియు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా కె.రమేష్ దీన్‌దయాల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల విద్యాధికారి శ్రీ నాగయ్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కళావతి, అశోక్ ఏఈ గ్రేడ్ మిషన్ భగీరథ, ఎస్.సురేందర్, ఏపిఓ పాల్గొన్నారు.

## జన్మభూమికి సేవ చేయడం అభినందనీయం

### జడ్పి ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి

తిప్పర్తి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:



ఎన్ఆర్ఐ యుండి జన్మభూమిపై ప్రేమతో సేవ చేయడం అభినందనీయమని తిప్పర్తి జడ్పిటిసి పాశం రాంరెడ్డి అన్నారు. అమెరికాలో వైద్యుడుగా స్థిరపడిన తిప్పర్తి మండల కేంద్రానికి చెందిన గజ్జల శేషయ్య కుమారుడు గజ్జల మనోహర్ తిప్పర్తి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి రూ. 20లక్షలు, స్మశాన వాటిక ప్రహరీ గోడకు రూ. 10లక్షలు ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల అమెరికా నుండి వచ్చిన సందర్భంగా తిప్పర్తి జడ్పిటిసి పాశం రాంరెడ్డి సోమవారం మనోహర్‌ను అతని తల్లిదండ్రులు గజ్జల శేషయ్య, విజయలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి సర్పంచ్ రొట్టెల రమేష్, మాజీ సర్పంచ్‌లు జాకటి మోష, గుండా సత్యనారాయణ, స్థానికులు గుండా వినయ్, నలపరాజు శ్రీను, గుండెబోయిన సైదులు, చిలక శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం కోసం స్టేడియానికి వాకింగ్‌కు వస్తే ఆరోగ్యం దేవుడెరుగు ఉన్న ఆరోగ్యం పోవటం ఖాయంగా కనిపిస్తుంది

### : దైద రవీందర్

నకిరేకల్, ఫిబ్రవరి27, ప్రభాతవార్త:



నకిరేకల్ మినీ స్టేడియానికి వచ్చే వాకర్స్ అభ్యర్థన మేరకు స్టేడియం పరిశీలించి అక్కడ నెలకొన్న పరిస్థితులు దారుణంగా ఉన్నదని డ్రైనేజీ స్టేడియం లోపల వాకింగ్ ట్రాక్ పక్కనుంచి కాలువ తీయటంతో స్టేడియం మొత్తం దుర్గంధ వాసనతో వాకింగ్ చేయలేక పోతున్నారని ఇక్కడ వాకింగ్ చేస్తే ఆరోగ్యం మాట దేవుడెరుగు ఉన్న ఆరోగ్యం పోయేలా ఉంది ఇప్పటికైనా స్టేడియం లోపల ఉన్న కాలువను పూడ్చి ప్రహరి గోడకట్టి స్టేడియాన్ని స్టేడియంలాగానే ఉంచాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేస్తున్న అభివృద్ధి చేసిన అభివృద్ధి అంటే స్థానిక తిప్పర్తి రోడ్డు, కడపర్తి రోడ్డు ఉదాహరణకు తీసుకోవచ్చు. ఎందుకంటే వాహనం, ఒళ్ళు, నడుము గుల్ల కావటానికి కేరాఫ్ అడ్రస్‌గా నకిరేకల్‌లోని ఈ రెండు ప్రధాన రహదారులు మారాయని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో కందగట్ల వాసు, యండి. యూసుఫ్, చెనగోని రాజశేఖర్ గౌడ్, షేక్ లతీఫ్, వంటెపాక సతీష్, పందిరి సతీష్, వాకర్స్ పాల్గొన్నారు.

## రీజినల్ స్థాయిలో ఉత్తమ అధ్యక్షులుగా ఎన్నికైన చంద్రశేఖర్ శెట్టి

నకిరేకల్, ఫిబ్రవరి27, ప్రభాతవార్త:



లయన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ సెంటిన్నియల్ సోమవారం రోజు ఉదయం 8.30 ని.లకు శుభం గార్డెన్స్, నాగారం రోడ్డు, చౌటుప్పల్‌లో మన ఆర్‌సి దాచేపల్లి ప్రకాశ్ రీజినల్ మీట్ యందు రీజినల్ స్థాయిలో మన అధ్యక్షుడు మారిడి చంద్రశేఖర్ సెట్టి ఉత్తమ అధ్యక్షుడుగా సెలక్ట్ కావడం మరియు బ్యానర్ ప్రజెంటేషన్‌లో ప్రథమ బహుమతి రావడం క్లబ్‌కు చాలా గర్వకారణం ఇది సాధించిన మన పిఎస్‌టిలను ఈ సందర్భంగా అభి నందించుచున్నాను. ఈ సన్మానం పొందటానికి మా పిఎస్‌టిలకు సహ కరించి వెన్నంటి ఉన్న లయన్ సభ్యులు అందరికి పేరు పేరున ధన్యవాదాలు తెలుపుచున్నాను. రీజియన్ మీటుకు హాజరైన క్లబ్ చార్టర్ ప్రసిడెంట్ యంజెఎఫ్ యానాల రజనీకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కందాల రాజేందర్‌రెడ్డి, ట్రెజరర్ కందాల వెంకట్‌రెడ్డి, యన్నం శ్రీనివాస్, కందాల ప్రేమ్‌నాథ్ రెడ్డి, యానాల రాంరెడ్డి, డాక్టర్ మోహన్‌రెడ్డి మరియు క్లబ్ ప్రాథమిక సభ్యులు హాజరై కార్యక్రమమును విజయవంతంచేసినందుకు ధన్యవాదాలు తెలుపుచున్నాను.

## వేములవాడ రాజరాజేశ్వరి స్వామి ఆలయాన్ని సందర్శించిన కంచర్ల

మోత్కూరు, ప్రభాతవార్త :




ఆయిల్‌ఫాం నర్సరీ సాగులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామ కృష్ణారెడ్డి రాజన్న సిరిసిల్లా జిల్లా సందర్శించి ఆ ప్రాంతంలో ఆయిల్‌ఫాం నర్సరీ తోటలను సందర్శించి పర్యవేక్షించారు. అనంతరం వేములవాడ రాజరాజేశ్వరి స్వామి ఆలయాన్ని సందర్శించి సతీసమేతంగా ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ తిరుమలేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబ మహిళకి ఆర్థిక సహాయం

కేతేపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:



కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బిజెపి నాయకులు కొప్పోలు గ్రామానికి చెందిన పేద కుటుంబ మహిళ ఈర్జాల ఉషకి రూ.10వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేతేపల్లి మండల బిజెపి ప్రధాన కార్యదర్శి వెంకట్ పిట్టల, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గద్దం వేణుగోపాల్‌రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు సమ్మెట విజయలక్ష్మి, మాజీ మండల అధ్యక్షులు తాడోజు నర్సింహ్మా చారి, మరియు మరొక మాజీ మండల అధ్యక్షులు చెరుకు రోషయ్య, కొప్పోలు శక్తి కేంద్ర ఇంఛార్జ్ వీరు నాయుడు పాల్గొన్నారు.


## రాజీవ్ స్వగృహ శ్రీవల్లి టౌన్‌షిప్ ఓపెన్ ప్లాట్‌లు,పాక్షిక నిర్మాణ గృహాల నాల్గవ విడత ప్రత్యక్ష వేలం పై ప్రీ బిడ్ సమావేశం

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :

నార్కట్‌పల్లి మండల ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో ఎంజియు యూనివర్సిటీ ఎదురుగా శ్రీవల్లి టౌన్‌షిప్‌లో మూడు విడతల ప్రత్యక్ష వేలం తర్వాత మిగిలిన రాజీవ్ స్వగృహ ఓపెన్ ప్లాట్లు (133), పాక్షిక నిర్మాణ గృహాలు (252) విక్రయానికి ప్రీ బిడ్ అవగాహన సదస్సు నేడు ఫిబ్రవరి 28న సాయంత్రం 4 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఉదయాదిత్య భవన్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రీ బిడ్ సమావేశంలో ఆసక్తి ఉన్న ఔత్సాహికులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఇందుకు సంబంధించిన వివరాలు ప్రాజెక్టు కో ఆర్డినేటర్ సెల్ నెం. 9154339209 సంప్రదించాలని ఈ ప్రకటనలో తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి జగదీష్‌రెడ్డి

ఆత్మకూర్ఎస్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:



మండలం గట్టికల్‌కు చెందిన మాజీ సర్పంచ్ మడ్డి వెంకన్న కుమారుడు శ్రవణ్‌కుమార్ వివాహం జాన్సీరానితో జరిగింది. బిజీ షెడ్యూల్ కారణంగా వివాహానికి హాజరుకాలేక పోయిన సూర్యాపేట శాసనసభ్యులు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి నేడు గట్టికల్‌లోని వెంకన్న స్వగృహానికి వచ్చి నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.

## సద్దుల చెరువు టాంక్‌బండ్ వద్ద మంత్రి జగదీశ్వర్‌రెడ్డి సందడి

సూర్యాపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

పట్టణానికి మణిహారంగా ఉన్న సద్దుల చెరువు ట్యాంక్‌బండ్ వద్ద మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సోమవారం సందడి చేశారు. నల్గొండ నుండి సూర్యాపేట లోని క్యాంపు కార్యాలయానికి వెలుతున్న మంత్రి సడన్‌గా టాంక్‌బండ్ వద్ద కాన్వాయ్‌ను ఆపి సరదాగా కాసేపు టాంక్ బండ్‌పై సేద తీరారు. మంత్రి రాకను పసిగట్టిన పిల్లలు హాలో సార్ అంటూ చుట్టూ కూడారు. ఏమి చదువుతున్నారని, వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు మంత్రి. యువకులతో మాట్లాడిన మంత్రి వారి చదువుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇత కొంత మంది వ్యాపారులను వారి వ్యాపార లాభ నష్టాలు అడిగి తెలుసుకున్నారు. మంత్రి వెంట జడ్పిటీసీ జిడి బిక్షం, ఎంపీపీ నెమ్మాది బిక్షం, చివ్వెంల వైస్ ఎంపీపీ జీవన్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు ఉప్పల ఆనంద్, గుర్రం సత్యనారాయణరెడ్డి, మట్ట రాజుయాదవ్, గుండపు నేని కిరణ్, గాలి సందీప్‌నాయుడు, రఫీ తదితరులు ఉన్నారు.



# ఫణిగిరి బ్రహ్మోత్సవాల పోస్టరు ఆవిష్కరణ

*నాగారం 27 ప్రభాతవార్త*

నాగారం మండల పరిధిలోని ఫణిగిరి శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్స వాల పోస్టరును మంత్రి జగదీష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ సూర్యాపేట మంత్రి కార్యాలయంలో, స్థానిక శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ తిరుమలగిరి ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం వేరు వేరుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 3వ





తేది నుంచి 14వ తేది వరకు జరిగే బ్రహ్మోత్స వాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, ఆలయ కమిటీ చైర్మెన్ ఆవుల సతీష్, వైస్ చైర్మెన్ మామిడి మల్లయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు జంపాల రాజు, లాజర్, నాతి మహేష్, కల్లెట్లపల్లి శ్రీనివాస్, శేఖర్‌రెడ్డి, జాన్‌వెస్లీ, వెంకటనారాయణ, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# భగీరథలో అన్ని సమస్యలే

**- అధికారుల తీరును తీవ్రంగా తప్పు పట్టిన ఎంపిపి, జడ్పిటిసి**

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*



మండలంలోని మిషన్ భగీరథ పథకంలో అన్ని సమస్యలే ఉన్నాయని, రాబోయే వేసవిలో త్రాగునీటి సరఫరా ఏవిధంగా జరుగుతుందని ఎంపిపి లకుమళ్ల జ్యోతిభిక్షం, జడ్పిటిసి రాపోలు నర్స య్యలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో మండలంలో త్రాగునీటి సరఫరా, మిషన్ భగీరథ సమస్యలపై సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి లకుమళ్ల జ్యోతి భిక్షం అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. పలు గ్రామాలలో పైప్‌లైన్ పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయని, నల్లాలు బిగించలేదని, టా ్యంకుల్లోకి నీరు ఎక్కడం లేదని , పైప్‌లైన్ల నిర్మాణం కోసం సిసి రోడ్లు తవ్వి వదిలేశారని, అనేకచోట్ల పైపులైన్‌ల లీకేజీలు ఇలా అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యదర్శులు సమావేశం దృష్టికి తీసుకువచా ్చరని అన్నారు. తక్షణమే అసంపూర్తి పనులు పూర్తి చేయాలని, జిల్లా అధికారులు చొరవ చూపి యుద్ధప్రాతిపదికన మరమ ్మతులు చేపట్టాలని ఆదేశించారు. పెంచికల్‌దిన్న గ్రామంలో పైప్‌లైన్‌పనులు అసంపూర్తిగా జరిగాయని, వేసిన పనులు అస్థవ్యస్థంగా మారాయని, కొన్ని గృహాలకు నల్లాలు బిగించలేదని, మరికొన్ని గృహాలకు కనెక్షన్ ఇవ్వలేదని పెంచికల్‌దిన్న ఎంపిటిసి ఎల్లబోయిన లింగయ ్య, కల్లూరు సర్పంచ్‌పల్లెపంగు నాగరాజులు సభ దృష్టికి తీసుకు వచ్చారు. పులగంబండతండాలో పైప్‌లైన్లలో నీటి ఉధృతి లేకపోవడంతో టా ్యంకులకు ఎక్కడం లేదని సర్పంచ్ హస్సేన్, మండ కో ఆప్షన్ సభ్యులు తెలిపారు. నూతనంగా నిర్మించిన గృహాలకు పైప్‌లైన్ నిర్మాణం చేపట్టలేదన్నారు. గడువు దాటిన తర్వాత పైపులైన్ మరమ్మతులు, కొత్త పైపులైన్ నిర్మాణాలు ఆయా గ్రామపంచాయతీలే చేపట్టాలన్నారు. గ్రామపంచాయితీలకు అప్పగించిన పైప్‌లైన్ల లోపాలను గుత్తేదారులతో సరిచేయిస్తామని, త్రాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు చేపడతామని ఆర్‌డబ్ల్యుఎస్‌డీఈ వెంకటరెడ్డి సభలో వెల్లడించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి తాళ్లూరి లక్ష్మీనారాయణ,ఎంపిడివో శంకరయ్య, మిషన్ భగీరథ ఏఈ శ్రీనాథ్, పలు గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

*మఠంపల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాళోతు బాలునాయక్ అన్నారు. సోమవారం మండలంలోని రఘునాథపాలెం గ్రామంలో మహాసభల గోడపత్రికను ఆ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారి ్చ 1, 2, 3 తేదీలలో మిర్యాలగూడలో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని గోడపత్రికను విడుదల చేశారు. అనంతం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, పోడుభూముల సమస్యలను పరిష్కరించాలని, గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్‌ను అమలు చేయాలని, గిరిజన తండాలలో గ్రామ పంచాయితీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. మహాసభలకు జిల్లా నుండి పెద్ద సంఖ్యలో గిరిజనులు తరలి రావాలని, మహాసభలను జయప్రదం చేయాలని



కోరారు. ఈ కార ్య క్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు భూక్య పాండునాయక్, సిఐటియు మండల కన్వీనర్ రన్‌మియా, శ్రీనునాయక్, రామునాయక్, జానునాయక్, హర్యా, లక్ష్మిబాయి, తరుణ్, సేవా, చిన్నానాయక్‌తదితరులు పాల్గొన్నారు.

# భగీరథ కోసం రూ.లక్ష కోట్లు ఖర్చు చేసినా త్రాగునీరు కొనుకుంటున్నరు

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత ్వం మిషన్ భగీరథ పేరుతో రూ.లక్ష కోట్లు ఖర్చు చేసినా రాష్ట్ర ప్రజలు ఇంకా త్రాగునీరు కొనుక్కుంటున్నారని బిజెపి జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ ్యరెడ్డి విమర్శించారు. మండలంలోని కల్లూరు, దాచారం గ్రామాలలో ప్రజాగోస బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా బిజెపి స్ట్రీట్ కార్నర్ సమావేశానికి హాజరై మాట్లాడారు. ఉచిత విద్య, ఉచిత వైద్యం, అర్హులైన పేదలందరికీ ఇండ్లు, రైతులకు పసల్ బీమాయోజన అందిస్తామన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం కూలీలకు రోజుకు కనీస వేతనం రూ.250లు చెల్లిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం కేవలం



రూ.65లు చెల్లిస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వంప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ప్రతి పేదవానికి ఇల్లు ఇస్తుంటే మన రాష్ట్రంలో ఆ పథకం అమలుకాకుండా అడ్డుకుంటుందన్నారు. బిజెపి మండలపార్టీ అధ్యక్షుడు పార్తనబోయిన విజయ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు, అంబళ్ల నరేష్‌గౌడ్, శక్తి ఇంఛార్జ్‌లు పల్లెపంగ వీరబాబు, ప్రవీణ్, వెంకన్న, సుధాకర్ తదితరులున్నారు.

# జీవ సంపద వృద్ధి చెందాలంటే నివారణ మాత్రలు తప్పనిసరి : సర్పంచ్

*నాగారం 27 ప్రభాతవార్త*



గొర్రెలు, మేకల జీవ సంపద వృద్ధి చెందాలంటే నట్టల నివారణ మాత్రలు వేయడం తప్పనిసరి అని మామిడిపల్లి సర్పంచ్ బిల్ల పుష్పమాల సత్తిరెడ్డి అన్నారు. సోమవారం నట్టల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందించే నివారణ మాత్రలను గొర్రెల, మేకల కాపరులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నివారణ మాత్రలు వేయడం వలన గొర్రెలు, మేకలు ఆరోగ్యంగా బలంగా పెరుగుతాయని దీని ద్వారా సంతానోత్పత్తి అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి బత్తుల రవి, ఎల్ఎస్ఏ మురళీ, మధుసుదన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కస్టమర్లకు నాణ్యమైన దుస్తులు అమ్మాలి



*హుజూర్‌నగర్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలో మొదటిసారిగా అతి పెద్ద బట్టల దుకాణం భద్రకాళి షాపింగ్‌మాల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి అన్నారు. పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన భద్రకాళి షాపింగ్ మాల్‌ను సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి ప్రారంభించి మాట్లాడుతూ ..కస్టమర్లకు నాణ్యమైన దుస్తులు అమ్మాలని, షాపింగ్ మాల్‌లో కుటుంబ సభ్యులందరికీ అవసరమయ్యే దుస్తులను అమ్మకాలు చేపట్టడం హర్షణీయమన్నారు. అతితక్కువ కాలంలో వినియోగదారుల మన్ననలు పొందాలని కోరారు. ఈకార్యక్రమంలో భద్రకాళి షాపింగ్ యాజమాన్యం, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ధాన్యం కుంభకోణంపై విచారణ జరపాలి

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లంల**

*తిరుమలగిరి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*



2019 నుండి 2022 రబీ సీజన్ వరకు తిరుమలగిరి మండలంలో ఐకెపి సెంటర్లలో జరిగిన ధాన్యం కొనుగోలు వ్యవహారంపై జిల్లా అధికారులు విచారణ జరపాలని సిపిఐ సూర్యపేట జిల్లా కార్యవం సభ్యులు, తుంగతుర్తి నియో జకవర్గ ఇంఛార్జ్ ఎల్లెంల యాదగిరి డిమాండ్ చేశారు. భూమి లేనటువంటి కొంతమంది రాజకీ య నాయకులు రైతులుగా అవతారమెత్తి ధాన్యం అమ్మకాలు జరిపి కోట్ల రూపాయలు దండుకున్నారని, వారిపై వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. లేనిఎడల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని వారన్నారు. ఈ కార్య క్రమంలో ఎండి.ఇక్బాల్, అశోక్, కోమిరెల్లి, సత్తయ్య, సైదులు, ఓడపల్లి యాదగిరి, ఎండి.చాందు, సైదా, వెంకన్న, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్ నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి



మిర్యాలగూడ క్రైం,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మెడికల్ పిజి విద్యార్థిని ప్రీతి మృతి పట్ల ప్రజా, విద్యార్థి, యువజన, కుల సంఘాల్లో నిరసనలు వెల్లువెత్తున్నాయి. ప్రీతి అత్మహత్యకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలంటూ సంఘీభావంగా పట్టణంలోని మీని మహిళా ఇంజనీరింగ్‌కళాశాల అధ్వర్యంలో విద్యార్థులు ఎంపిడిఓ కార్యాలయం నుండి గాంధీవిగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఎండి మహిమూద్‌అలీ మాట్లాడుతూ సమాజంలో పవిత్రమైన వైద్య విద్యనభ్యసిస్తున్న భావితరాలకు బాటలు వేసే విద్యార్థులు నైతిక విలువలు కోల్పోయి అరాచక, వికృష్ట చేష్టలతో సాటి విద్యార్థులను దురదృష్టకరమన్నారు. మిర్యాలగూడ ఎంపిడిఓ గారపాటి జ్యోతిలక్ష్మి మాట్లాడుతూ విద్యాసంస్థల్లో ర్యాగింగ్ నియంత్రణకు ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినప్పటికీ ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న ర్యాగింగ్, వేధింపులను నిలువారించడంలో అయా విద్యాసంస్థల యాజమాన్యాలు విఫలమయ్యాయన్నారు. అనంతరం విద్యార్థులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి అమె మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్‌అసిస్టెంట్ కరుణాకర్‌రావు, కళాశాల ప్రిన్సిపాల్ నేతల హరిబాబు, కళాశాల డైరెక్టర్ షహేలా బూతులు, డాక్టర్ ఫ్రెడే సాహెబ్, అధ్యాపకులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు. ఎల్‌హెచ్‌పిఎస్ అధ్వర్యంలో: లంబాడహక్కుల పోరాట సమితి అధ్వర్యంలో వైద్య విద్యార్థిని ధరావత్ ప్రీతి మృతిని నిరసిస్తూ సోమవారం చేపట్టిన కళాశాలల బంద్ సంఘం జిల్లా అధ్యక్షుడు ధనావత్ సిద్దూనాయక్ మాట్లాడుతూ పేద గిరిజన కుటుంబంలో పుట్టి పట్టుదలతో ప్రజలకు సేవలందించేందుకు వైద్య వృత్తిని ఎంచుకొని ఉన్నత విద్యనభ్యసిస్తున్న ప్రీతిని సీనియర్ విద్యార్థి సైఫ్ వేధింపులకు గురిచేయడంతో అమె అత్మహత్యకు పాల్పడిందన్నారు. వేదింపులపై గత డిసెంబర్‌లోనే కళాశాల యాజామన్యం డైరెక్టర్, ప్రిన్సిపల్, హెచ్‌ఓడిలకు తెలియజేసినప్పటికీ అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఈఘటన జరిగిందన్నారు. ప్రీతి మృతి పట్ల సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా, ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం జిల్లా అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, చందునాయక్, పవన్‌నాయక్, నాగరాజు, శివ, మహేష్‌యాదవ్, కిషన్, రామునాయక్‌లున్నారు.

ప్రీతిఅత్మహత్యకు కారకులైన వారిని శిక్షించాలి: సిసాయినాయక్

వరంగల్ జిల్లాలోని మెడికల్ కళాశాలలో పిజి వైద్య విద్యనభ్యసిస్తున్న మెడికో విద్యార్థిని ప్రీతి అత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని బంజారాబేరి నల్లగొండ జిల్లా అధ్యక్షులు నేనావత్ సిపాయినాయక్ అన్నారు. సోమవారం అయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థిపైనే ఇలాంటి అఘాయిత్యాలు జరగడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాపానాయక్, క్రాంతికుమార్, సైదానాయక్, రవితేజ, చందు, రమేష్, వినోద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రీతిఅత్మహత్యకు కారకులైన వారిని శిక్షించాలి

త్రిపురారం,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

వరంగల్ జిల్లాలోని మెడికల్ కళాశాలలో పిజి వైద్య విద్యనభ్యసిస్తున్న మెడికో విద్యార్థిని ప్రీతి అత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ట్రైకార్ చైర్మన్, ఎఐబిఎస్‌ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఇస్లావత్ రాంచందర్‌నాయక్ అన్నారు. సోమవారం ప్రీతి మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ దోషులు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని, అమె కుటుంబానికి అండగా ఉంటామన్నారు. అదే విధంగా మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ప్రీతి మృతి పట్ల నిరసన వ్యక్తం చేస్తూ విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చారు. మెడికల్ కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపల్, హెచ్‌ఓడిలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, ప్రీతిని సీనియర్ విద్యార్థి సైఫ్ వేదింపులకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదన్నారు. మండలంలోని చెన్నాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్య విద్యార్థిని మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ తరగతులను బహిష్కరించారు. అమె మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఎఐబిఎస్‌ఎస్ నియోజకవర్గ అధ్యక్షులు కేతావత్ బిక్షానాయక్, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు ధనావత్ భాస్కర్‌నాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్‌నాయక్, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, లాలునాయక్, నవీన్‌నాయక్, సోషల్‌మీడియా ఇంచార్జి ధనావత్ వెంకటేశ్వర్లునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అశయ సాధనకు కృషి చేయాలి

మిర్యాలగూడ అర్బన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అశయ సాధనకు అందరు కృషి చేయాలని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు డాక్టర్, కొండేటి వెంకట్‌లు అన్నారు. మార్చి 4న హైద్రాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర మహాసభల సన్నాహాక సమావేశంలో మహాసభల కరపత్రాన్ని అవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు కత్తుల సూర్యనారాయణతో కలిసి వారు మాట్లాడుతూ హైద్రాబాద్‌లోని బొగ్గులకుంట వద్ద తెలంగాణ సారస్వత పరిషత్ అవరణంలో జరిగే మహాసభల్లో రాజ్యసభ సభ్యులు అర్.కృష్ణయ్య, గిన్‌బుక్‌అప్‌వరల్డ్ సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ జెబి రాజు, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, జాతీయ ఎస్‌సి కమిషన్ మాజీ సభ్యులు రాములు, షెడ్‌కులాల హక్కుల పరిరక్షణ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజుతో పాటు ఎందరో మేధావులు పాల్గొనే ఈ మహాసభలకు రాజకీయ, కుల, మత ప్రాంతాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు హాజరుకావాలన్నారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు గుడపూరి శ్రీనివాస్, కోడిరెక్క శౌరి, మంద శ్రీనివాస్, మారయ్య, జానపాటి రవి తదితరులు పాల్గొన్నారు.




# కాలుష్య నియంత్రణపై ఉద్యమించాలి: రతన్‌సింగ్‌నాయక్

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

. పట్టణ పరిసర ప్రాంతాలో ల్ల వందకు పైగా రైస్‌మిల్లులు నిబంధనాలకు విరుద్దంగా ఏర్పాటు చేశారన్నారు. మిల్లుల నిర్వాహకులు బాయిల్డ్ వాటర్ శుద్ది చేసి ప్లాంట్‌లు ఏర్పాటు చేయకుండా సమీపంలోని చెరువులు, కాల్వల్లోకి వ్యర్థ జలాలు తాగి చేపలు జలచరాలతో పాటు పశు పక్షాదులు మృత్యువాత పడుతున్నట్లు తెలిపారు. ఇటీవల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పొల్యూషన్ కంట్రోల్‌బోర్డులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. రైస్‌మిల్లుల నుండి వస్తు పొగ, బూడిద, పొట్టు, బాయిల్ వాటర్ వల్ల జల వాయు కాలుష్యం జరుగుతుందన్నారు. ప్రజారోగ్యం పరిరక్షణకు పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు, రైతులు చైతన్యవంతులై కాలుష్య నియంత్రణకు ఉద్యమించాలన్నారు. విజయ్, నరేష్, లాలు, సైదా, ఉమా, నాగేశ్వర్‌రావునాయక్ పాల్గొన్నారు.




# శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

మేళ్ళచెరువు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా ఏకాదశ మహన్యాసపూర్వక రుద్రాభిషేకములు, పంచామృతాభిషేకములు, సహస్రనామ అర్చనలు, నమకం చమకంవిశేష అర్చనలు, హారతులు, గుడిసేవలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, చైర్మన్ వర్రా వెంకటరెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో జరిగిన అవతవకలపై విజిలెన్స్ విచారణ

తిరుమలగిరి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలకేంద్రంలో ఐకెపి కేంద్రాలలో జరిగిన ధాన్యం కొనుగోలు కుంభకోణంపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో విచారణ నిర్వహించారు. తిరుమలగిరి మండలంలో గతంలో ఐకెపి కేంద్రాలలో రైతుల పేర్లు చూపి ఇతరుల ఖాతాలోకి డబ్బులు మళ్లించినట్లుగా ఆరోపణలు వచ్చాయి. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించడంతో జిల్లా సివిల్ సప్లయ్ అధికారులు, రాష్ట్ర విజిలెన్స్ అధికారులు, వ్యవసాయశాఖ అధికారులను, ఐకెపి సిబ్బందిని పిలిచి విచారణ జరిపారు. ఈ విచారణలో విజిలెన్స్ అధికారి సూర్యప్రకాశ్, సివిల్ సప్లయ్ డిఎం రాంపతి, సిబ్బంది తదితరులున్నారు.

# ప్రీతికి ఘనంగా నివాళులు

తిరుమలగిరి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

లంబాడీ హక్కుల పోరాటసమితి ఆధ్వర్యంలో డాక్టర్ ప్రీతి ఆత్మహత్యకు కారకులైన వారిని వెంటనే శిక్షించాలని సోమవారం తెలంగాణ చౌరస్తా వద్ద కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామికవాదులు, ప్రజాతంత్రవాదులు, అఖిల పక్షనాయకులు, లంబాడీ హక్కుల పోరాటసమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో ట్రై సైకిల్ పంపిణీ

తిరుమలగిరి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధికార ప్రతినిధి, తుంగతుర్తి నియోజకవర్గ ఇంఛార్జ్ ఏపూరి సోమన్న ఎర్ర ముత్తయ్య కుటుంబాన్ని సందర్శించి వారికి ట్రై సైకిల్‌ను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే రోజులలో షర్మిలమ్మ నాయకత్వంలో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి పాలన వస్తుందని, ప్రతి బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. రానున్న ఎలక్షన్‌లో వైఎస్సార్ తెలంగాణ పార్టీని ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతలకుంట్ల పరమేష్, అనుదీప్, దిలీప్, ముసుకు శ్రీను, తడకమళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మంచి చదువుతో మంచి భవిష్యత్

మేళ్ళచెరువు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ శ్రీనగర్‌కాలనీలోగల లిటిల్ స్కాలర్‌స్కూల్‌లో జరిగిన విద్యా సదస్సులో పాఠశాల చైర్మన్ జూపల్లి భార్గవి మాట్లాడుతూ శ్రద్ధగా, పట్టుదలగా, క్రమశిక్షణగా మంచిగా చదువుకున్న విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. సైన్స్ పట్ల ఆసక్తి, అవగాహన పెంచుకోవాలని కోరారు. తొలుత జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్తమ విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు, జిఎం డాక్టర్ నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ పావని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మండలంలోని వనిపాకల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు వార్షిక పరీక్షలకు కావాల్సిన ప్యాడ్లు, పెన్నులు, స్కేల్, జ్యామెట్రీ బాక్సు వంటి సామాగ్రిని సోమవారం అదే పాఠశాలకు చెందిన 2015-16 పదవ తరగతా బ్యాచ్ విద్యార్థులు తమ సహచర మిత్రుడు పీక మధుకుమార్ జ్ఞాపకార్థంగా సమకూర్చిన సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి పదవ తరగతిలో మంచి మార్కులు సాధించాలని వారు సూచించారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటిని సాధించేందుకు విద్యార్థులు కృషి చేయాలన్నారు. విద్యాభ్యాసం చేసిన పాఠశాలను గుర్తుంచుకుని పూర్వ విద్యార్థులు సహకారం అందించడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు దంతూరి సైదులుగౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో



ఉపాధ్యాయులు గంపల రవీందర్‌రెడ్డి, రాపోలు శ్రీనివాసులు, బొమ్మలపల్లి మల్లేష్, శోభారాణి, సరిత, మహాదేవి, ప్రభాకర్‌చారి, పూర్వ విద్యార్థులు బర్రె మధు, మేడి వేణుకుమార్, మేడి రాకేష్, మామిడి శివ, పీక సాయికుమార్, జటంగి గణేష్, పోగుల వినయ్, పిట్టల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

సమాజ హితం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ముఖ్యంగా విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని యువ సంఘర్షణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అనుమోజు రామాచారి పేర్కొన్నారు. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం మెడిటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులకు పిల్లలపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి ఒక్కరు సన్మార్గంలో నడుస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. గురువులు చెప్పే విద్యను అభ్యసించడం ద్వారా ఉజ్వలమైన భవిష్యత్‌కు బాటలు వేస్తుందని, సమాజంలో ప్రతి ఒక్కరినీ గౌరవిస్తూ గుర్తింపు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్నూరు నర్సింగరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

తుంగతుర్తి, పిబ్రవరి 27, ప్రభాతవార్త:

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోపించాలని గుడి తండ గ్రామ సర్పంచ్ శ్రీమతి గుగులోతు బారతి పుణ్య నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని గుడితండ లోని ప్రాథమిక పాఠశాల రాజ తండ నందు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు చక్కగా విద్యాబోదన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో విద్య యొక్క ప్రాముఖ్యత చాలా గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ గోసుల వెంకన్న, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ శ్రీ గుగులోతు సంతోష్, అంగన్వాడీ



టీచర్ గుగులోతు రజిత, గ్రామ పంచాయితీ కార్యదర్శి సురేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శతకోటి రామనామ జపయజ్ఞం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం సాయంత్రం శతకోటి రామనామ జపయజ్ఞం కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మరుకకు శ్రీ భావానంద స్వామి వారి ఆశీర్వాదంతో అదరాసు శ్రీధర్‌శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ నంగునూరు రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగగా మహిళలు, పిల్లలు, పెద్దలు, యువకుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నంగునూరు రాజు, సోమయ్య, సత్యనారయణ, ప్రసాద దాత తానేష, బెజుగం నాగభూషణం, బెజుగం చంద్రశేఖర్, బెజుగం శ్రీనివాసులు, నాళళ శేఖర్, బిర్రు సుదర్శన్, బిర్రు శ్రీనివాసులు, బుడుమ సత్యనారాయణ, సోమసాని చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత వైద్య శిబిరాలు

చౌటుప్పల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలంలో విద్యాభివృద్ధికి దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని పలువురు ప్రజా ప్రతినిధులు అన్నారు. మండలంలోని కాట్రేవు, చింతలగూడెం, దామెర గ్రామాల్లో దివీస్ యాజమాన్యం సౌజన్యంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను సోమవారం సర్పంచులు బచ్చు రామకృష్ణ, ఆవుల రేణుక, నారెడ్డి అండాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మా మాట్లాడుతూ దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఉప సర్పంచులు యాదయ్య, ఎస్ఎంసి చైర్మన్లు, ప్రధానోపాధ్యాయులు ఉపేంద్ర, జయశీల, లక్ష్మీ, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జ్ వల్లూరి వెంకటరాజు, వి.వంశీకృష్ణ తదితరులున్నారు.

## ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



పేదలకు ఉచితంగా వైద్యం అందించేందుకు ఏరా ్పటు చేసిన ఉచిత వైద్య శిబిరాలను సది ్వనియోగం చేసుకోవాలని సర ్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మిర్యాలగూడ అపోలోరీచ్ అసుపత్రి అధ ్వర్యంలో ఏరా ్పటు చేసిన ఉచిత వైద్య శిబిరాలను అయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్ ్టర్ రాగమాలికాదేవి, మురళీకృషా ్ణరెడి ్డ, విజేందర్, బాలనరి ్సంహుడు తదితరులు పాలొ ్గన్నారు.

## నేడు కామ్రేడ్ పారేపల్లి మోహన్‌రావు వర్ధంతి

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

ఎస్ఎఫ్ఐ ఉద్యమ నిర్మాత, సిపిఎం పార్టీ నాయకులు, ప్రముఖ పాత్రికేయులు అమరజీవి కామ్రేడ్ పారేపల్లి మోహన్‌రావు వర్ధంతిని ఈనెల 27న స్థానిక అరిబండిభవన్‌లో నిర్వహిసు ్తన్నట్లు సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మర్రి నాగేశ్వరరావులు సోమవారం తెలిపారు. నేరేడుచర్ల ప్రాంతంలో మొదటిసారిగా ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాన్ని స్థాపించి ఎంతోమంది విద్యార్థి నాయకులను తయారు చేసిన ఘనత మోహన్‌రావు సొంతమన్నారు.



సిపిఎం పార్టీ కార్యకర్తగా, నేరేడుచర్ల వార్డు సభ్యుడిగా ఉంటూ 15 సంవత్సరాలపాటు ఏకకాలంగా ప్రజలకు సేవలందించారన్నారు. పత్రికారంగంలో 25 సంవత్సరాలు ప్రజాశక్తి దిన పత్రిక విలేకరిగా పని చేస్తూ అనారోగ్య కారణాలతో గత మూడు సంవత్సరాలక్రితం మరణించిన మోహన్‌రావు 3వవర్ధంతి సభకు ప్రతి ఒక్కరు హాజరై నివాళులర్పించాలని కోరారు.

## గుంటి పిచ్చయ్యకు స్వామి వివేకానంద జీవిత సాఫల్య పురస్కారం

మఠంపల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



మండలకేంద్రానికి చెందిన కళాకారుడు గుంటి పిచ్చయ ్యకు స్వామి వివేకానంద జీవిత సాఫల్య పురస్కారం దక్కింది. తెలంగాణ రాష్ట్రం జాతీయ కళావేదిక రవీంద్రభారతిలో వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సావిత్రిభాయి పూలే,ఆధ్యాత్మిక గురువు స్వామి వివేకానంద జీవిత సాఫల్య పురస్కారం సోమవారం హైద్రాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సినీ, టివి రంగస్థల కళాకారుడు గుంటి పిచ ్చయ్య స్వామి వివేకానంద పాత్రలో కళావేదికపై ప్రదర్శించారు. కళారంగానికి ఆయన చేస్తున్న సేవలకు గాను ఈ పురస్కారం లభించింది. తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ చైర్మన్, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలాచారి, దైవజ్ఞ శర్మ, ప్రముఖ సినీ హీరో కిరణ్ చేతుల మీదుగా గుంటి పిచ ్చయ్యను సత్కరించి స్వామి వివేకానంద జీవిత సాఫల్యపురస్కారాన్ని ప్రదానం చేసి సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య అధ్యక్షుడు తడకమళ్ల రాంచందర్‌రావు, తెలంగాణ రా ష్ట్ర సంగీత నాటక అకాడమీ చైర్‌పర్సన్ శ్రీమతి దీపికారెడ్డి, హోప్ స్వచ్చంద సేవా సమితి, సింధు ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్, చైర్మన్ దైద వెంకన్న, బుర్రి వెంకటేశ్వర్లు, అబ్రహాం, లక్ష్మి, పలువురు సాహితి సామాజిక వేత్తలు గుంటి పిచ ్చయ్యకు అభినందనలు తెలిపారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొ ని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి నర్సి ంహామూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జీవాల పెంపకంలో జాగ్రత్తలు అవసరం

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



జీవాల పెంపకంలో యజమానులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సి ంహ పేర్కొన్నారు. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో పశు వైద్య, పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు ముందస్తుగా నట్టల నివారణ మందును ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎప్పటికప్పుడు జీవాల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటే నష్టాన్ని అరికట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దుబ్బ పద్మ కుమారస్వామి, ఉపసర్పంచ్ రాచకొండ శ్రీనివాస్, పశు వైద్యాధికారి శ్రీనివాస్, అచ్చిన యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో ముగ్గురికి గాయాలు

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

కుక్కల దాడిలో ముగ్గురు గాయపడిన ఘటన మండలంలోని ఎలికట్టె గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పిల్లి రాజు, ఉయ్యాల రాములమ్మ, పెరిక లవన్‌కుమార్‌లు తమ వ్యక్తిగత పనుల నిమిత్తం కాలినడకన వీధుల్లో వెళ్తుంటే వీరిపై గ్రామంలోని వీధి కుక్కలు ఒకరి వెనుక మరొకరిపై దాడి చేశాయి. దీంతో వారు కిందపడిపోవడంతో కాళ్లు, చేతులపై తీవ్రంగా కరిచాయి. చికిత్స కోసం గాయపడిన వారికి కుటుంబ సభ్యులు చిట్యాల ప్రాథమిక ఆకోగ్య కేంద్రానికి తీసుకెళ్లి టీకాలు వేయించారు. ఇప్పటికే గ్రామంలో 8 మంది కుక్కకాటుకు గురయ్యారు. కుక్కల బెడదను నివారించాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

## బిఆర్ఎస్ నాయకునికి ఎమ్మెల్యే పరామర్శ

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



మండలంలోని చెర్వుగట్టు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కమ్మంపాటి వెంకటయ్య మాతృమూర్తి నర్సమ్మ అకాల మరణం పట్ల స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య సంతాపం తెలిపారు. సోమవారం ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సంతాపం తెలిపిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, ఎంపిటిసి మేకల రాజిరెడ్డి, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

## పట్టణాలకు ధీటుగా పల్లెల ప్రగతి


నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో పట్టణాలకు ధీటుగా పల్లెల్లో కూడా ప్రగతి జరిగేలా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి దేశంలోనే నెంబర్ 1 సీఎంగా ఖ్యాతి గాంచారని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి మరయిఉ నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యలు అన్నారు. సోమవారం మండలంలోని నక్కలపల్లి, పల్లెపహాడ్, అమ్మనబోలు గ్రామాలలో దాదాపు కోటి రూపాయలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేసి మాట్లాడారు. అన్ని పల్లెల్లో కూడా నాణ్యమైన రోడ్డు వసతులు కల్పించి రవాణా సౌకర్యాలను పెంచడంతో ఎన్నో ఆర్థిక వ్యవహారాలకు, వైద్య సదుపాయాలకు, వ్యాపారలకు బాటలు వేస్తున్నది తెలంగాణ ప్రభుత్వం అని వారు అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు యానాల అశోక్ రెడ్డి, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కొండూరు శంకర్ గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బండ జగన్మోహన్ రెడ్డి, సర్పంచ్‌లు ఈద మాధవి నర్సి ంహ్మా, రమేశ్ రెడ్డి, బద్దం వరమ్మ రాంరెడ్డి, ఎంపిటిసిలు కనుకు అంజయ్య, కల్మకొలను లక్ష్మమ్మ, మేకల రాజిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బయటపడ్డ అతి పురాతన శివాలయం

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



మండలంలోని చిన్ననారాయణపురం గ్రామంలోని గుట్టల్లో అతి పురాతన శివాలయం వెలుగులోకి వచ్చింది. ఎన్నో ఏళ్ళుగా తమ పరిసరాలలో ఉన్న గుట్టల్లో శివాలయం ఉందని తెలిసిన శివ భక్తులు తండోపతండాలుగా గుట్టల వద్దకు వచ్చి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అయితే దేవాదాయ శాఖ అధికారులు ఆలయ ఐతిహాస్యాన్ని గుర్తించి ఆలయానికి తగు గుర్తింపు భక్తులకు సౌకర్యాలు కల్పించాలని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల సత్తయ్య, కుందూరు మోహన్ రెడ్డిలు కోరారు. సోమవారం బహిర్గతమైన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు.

## చెరువు నీరు వృధా... పట్టించుకోని అధికారులు...

నూతనకల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:



చెరువు తూములను ఎటువంటి అనుమతులు లేకుండా తీసి నీటిని వృదా చేస్తున్న సంఘటన మండల పరిధిలోని తాళ్లసింగారంలోని రేణిగుంట చెరువులో చోటు చేసుకుంది. గత రెండు మూడు రోజులుగా తూములను పూర్తిగా తీయడంతో చెరువు నీళ్లు బయటికి వెళ్లి చెరువు ఖాళీ అవుతుందని ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. గుర్తు తెలవని కొంతమంది వ్యక్తులు చేపలు పట్టడం కోసమే తూములు తీసి ఉండవచ్చని రైతులు అనుమానం వ్యక్తం చెరువు కింద వరిని సాగు చేశారని చెరువులోకి నీళ్లు పూర్తిగా వెళ్లిపోతే భూగర్భ జలాలు అడుగంటి బోర్లు బావులు ఎండిపోయే పంట నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ఎటువంటి అనుమతులు లేకుండా తమ స్వార్థం కోసం చెరువు నీటిని వృదా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని వెంటనే తూములను మూసివేయాలని అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

## ప్రీతి మృతి పట్ల సంతాపం

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

గిరిజన వైద్య విద్యార్థిని ప్రీతి గత అయిదు రోజులుగా నిమ్స్‌లో చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందడం పట్ల అక్కెనపల్లి ఎఫ్‌సిఎస్ డైరెక్టర్ మాజి ఎంపిటిసి కొమ్ము యాదయ్య సంతాపం వ్యక్తం చేశారు. ప్రీతి మరణానికి కారణమైన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని, సమీప భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన సోమవారం పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో కోరారు.

## వృద్ధులకు, వికలాంగుల పింఛన్లు పెంచాలి

తుంగతుర్తి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:



వృద్ధులకు వికలాంగులకు పెన్షన్లు పెంచి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో పెన్షన్లు అందించాలని మండల వికలాంగుల సంఘ అధ్యక్షులు జలగం శ్రీరాములు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద పెన్షనర్లు నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు రిటైర్డ్ ఉద్యోగి ఒరుగంటి సత్యనారాయణ మాట్లాడుతూ వృద్ధులకు వికలాంగులకు రాష్ట్ర ప్రభుత్వం పించన్ పెంచాలని, ప్రతి నెల పదో తారీకు లోపు బ్యాంకుల్లో జమ చేయాలని కోరారు. తక్షణమే జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ సహకారంతో సకాలంలో పించన్లు బ్యాంకుల్లో పడే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భయ్యా లింగయ్య, తలాడ శ్రీను, నగర కంటి వెంకన్న, జైత్రంగి సోమయ్య, శ్రీరాములు, తడకమల ఎల్లయ్య, సాయమ్మ, ఎస్‌కె. మదర్, పలువురు పెన్షనర్లు పాల్గొన్నారు.

## గట్టికల్‌లో మంత్రి జగదీష్‌రెడ్డి పరామర్శ

ఆత్మకూర్ఎస్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:



మండల పరిధిలోని గట్టికల్ సోమవారం రాత్రి మంత్రి జగదీష్‌రెడ్డి పలువురిని పరామర్శించారు. నూతన వధూవరులను మడ్డి శ్రవణ్‌కుమార్ జాన్సి రాణీ లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ నాయకుడు గిలకత్తుల వెంకటయ్యను పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గోరెంట్ల ముత్తయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. మంత్రి వెంట జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గొపగాని వెంకట్‌నారాయణగౌడ్, డీసీఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్యయాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు తూడి నర్సి ంహారావు తదితరులు పాల్గొన్నారు

## సంపూర్ణ అంధత్వ నిర్మూలన ప్రభుత్వ లక్ష్యం

మోతె, పిబ్రవరి 27, ప్రభాతవార్త:



సంపూర్ణ అంధత్వ నిర్మూలన ప్రభుత్వ లక్ష్యమని సర్పంచ్ గుండాల గంగులు యాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని రాఘవపురం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భౌతికంగా చూపు కోల్పోయిన వారికి తిరిగి చూపు ప్రసాదించడానికి చేపట్టిన కార్యక్రమమే కంటి వెలుగు అన్నారు. వారి కోసమే ప్రభుత్వం నేరుగా గ్రామాలలో శిబిరాలను ఏర్పాటు చేయాలనే నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైధ్యాదికారి నాగరాజు, వార్డు మెంబర్స్ ఆశాలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. .

# రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

## : డిసిసి అధ్యక్షులు కుంభం

*బీబీనగర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

రాష్ట్రంలో రాన్నున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని డిసిసి అధ్యక్ష క్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని జియాపల్లితండా, జియాపల్లి, జమీలాపేట, రాయరావుపేట, నెమరుగొమ్ముల, మీదితండా గ్రామాల్లో డిసిసి అధ్యక్షులు అనిల్‌కుమార్‌రెడ్డి సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో చెరమగీతం పాడాలన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని రానున్న ఎన్నికల్లో అధికారంలోకి తీసుకరాడం కోసం పాటుడపాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురగంటి సత్తిరెడ్డి, సందిగారి బస్వాయ్య, గోళి నరేందర్‌రెడ్డి, టంటం భార్గవ్, బండారు ఆగమయ్య, సుర్వి వేణు, దండెం ప్రభాకర్, పంజాల పెంటయ్య, బెండ ప్రవీణ్, శ్యామ్, రాజేశ్వర్, వాసుదేవ్‌రెడ్డి, రాజేందర్, దూడల మధు, గంగరి శ్రీనివాస్ తదితరులున్నారు.

# కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

*చౌటుప్పల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని జయశ్రీ గార్డెన్స్‌లో సోమవారం కల్యాణ లక్ష్మీ, షాదీ ముబాకర్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా ఎమ్మెల్యే కూసుకుట్ల ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, తహశీల్దార్ పల్‌రెడ్డి శ్యామ్‌సుందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, కౌన్సిలర్లు,



పలువురు సర్పంచులు, అధికారులు, నాయకులు తదితరులున్నారు.

# ఉరేసుకుని ప్రేమ జంట ఆత్మహత్య

*చందంపేట,ఫిబ్రవరి27,ప్రభాతవార్త:*

వారిద్దరూ ఇష్ట పడ్డారు. రెండేళ్లుగా ప్రేమించుకున్నారు. వివాహం చేసుకునేందుకు అమ్మాయి మైనర్ కావడంతోపాటు కులాలవేరుకావడంతో కుటుంబసభ్యులు అభ్యంతరం తెలపడంతో కలిసి జీవించలేమని, చావులోనైనా ఒకటవుదామని ప్రేమజంట ఆత్మహత్య చేసుకున్న సంఘనటన నేరేడుగొమ్ము మండలం కాచరాజుపల్లి గ్రామ శివారులో జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం దేవరకొండ



మండలంకొండ భీమనపల్లి గ్రామానికి చెందిన అందుగుల భిక్షమయ్య, మార్తమ్మ దంపతుల కుమారుడు అందుగుల రాకేష్(19) దేవరకొండ పట్టణంలో ఒకేషనల్ కోర్సు పూర్తిచేశాడు.కొండమల్లేపల్లి మండలం దోనియాల గ్రామానికి చెందిన వరికుప్పల కృష్ణయ్య ,జయమ్మ దంపతుల కుమార్తె వరికుప్పల దేవి(16)దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వం బాలికల కళాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చద వుతోంది.కాగా చింతపల్లి మం డలం లోని ఓ రెసిడెన్సియల్ పాఠశాల లో10వతరగతి చదువుతున్న రాకేష్ సోదరిని దేవి కలవడానికి తరచూ వెళుతున్న క్రమంలో రాకేష్‌తో






పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారి ,ఒకరిని విడిచి ఒకరు ఉండలేకవారు పెండ్లి ప్రస్తావన ఇరువురు కుటింబీకులకు వేరువేరుగా వివరించగా వారు అంగీకరంచకపోవడంతో మనస్థాపం చెందివారు ఆదివారం సాయంత్రం ఆజంట ద్విచక్రవాహనంపై ఉసర్లబుడ్డి నల్లమల్ల ప్రాంతానికి వెళ్లి ఓ చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. సోమవారం ఉదయం వ్యవసాయ పనులకు వెళుతున్న పలువురు చెట్టుకు ఉరివేసుకుని వేలాడుతూ ఉన్న దృశ్యాన్ని చూసి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని,అక్కడ లభించిన పురుగులమందు, సూసైడ్ నోట్, సెల్‌ఫోన్, ద్విచక్రవాహనంను స్వాదీనం పరుచుకుని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ రాజు తెలిపారు.కాగా రాకేష్‌కు చిన్నతనంలోనే తండ్రి మరణించడంతో కుటుంబ పోషణకై కూలి పనులకు వెళ్లేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మా చావుకు ఎవరూ బాధ్యులు కారుమాప్రేమ వివాహానికి పెద్దలు అంగీకరించకపోవడం వల్లనే కలిసి జీవించలేమని తెలిసి కలిసి చనిపోతున్నామని,అమ్మా క్షమించు, వచ్చే జన్మలో పుడతా అని, దేవికి వేరేవారితో సంబందాలు చూస్తున్నారని భరించలేక ఇద్దరం కలిసి చనిపోతున్నామని సూసైడ్ నోట్‌లో ఉన్నట్టు వారు తెలిపారు.

# గులాబిశ్రేణుల్లో జోష్ .. బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

## ఎమ్మెల్యే రవీంద్రకుమార్

*దేవరకొండ,ఫిబ్రవరి27, ప్రభాతవార్త:*

బిఆర్ఎస్ పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చందంపేట మండలం నక్కలగండి తండాకు చెందిన 100మంది ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేశారు. పార్టీలో చేరినవారికి ఆయన గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న రోజుల్లో జాతీయ రాజకీయాల్లో బిఆర్ఎస్ క్రియాశీలక పాత్ర పోషించనున్నదని తెలిపారు. సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన అభివృధినద , సంక్షేమ ఫథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ప్రతి కార్యకర్త కుటుంబానికి గులాబి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల



అధ్యక్షులు ముత్యాల సర్వయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షులు దొందేటి మల్లారెడ్డి, రైతు బంధు అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ అర్జున్‌సింగ్, బొల్లు రామకృష్ణ, బొద్దికూరా మహాలక్ష్మయ్య, సబావత్ భారత్ కుమార్ ,బొడ్డుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# బీబీనగర్ ఇన్చార్జిగా రాజాపేట ఎంపీఓ దినకర్

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట ఎంపీగా చక్కటి విధులు నిర్వర్తిస్తున్న ఎంపీఓ దినకర్ బీబీనగర్ ఎంపీఓగా ఇంచార్జ్ బాధ్యతలను అప్పగిస్తూ జిల్లా కెలక్టర్ పమేలా సత్పతి ఉత్తర్వుల జారీ చేశారు. ఇప్పటిమేరకు బీబీ నగర్ ఎంపీవోగా విధులు నిర్వహిస్తున్న ఎస్.స్వాతి అనారోగ్య ఇతర వ్యక్తిగత కారణాల సెలవులో వెళ్ళగా రాజాపేట ఎంపీఓకు అదనపు బాధ్యతుల అప్పగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# మెడికో ప్రీతి మృతికి కారకులను ఉరి తీయాలి

*సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

మెడికో విద్యార్థిని ధరావత్ ప్రీతి మృతికి గల కారకులను వెంటనే ఉరి తీయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేనావత్ జలందర్ నాయక్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రోజు రోజుకు శాంతి భద్రతలు క్షిణించిపోతున్నాయాన్నరు. దిశ ఎన్‌కౌంటర్ మాదిరిగానే ప్రీతి మృతులను ఎన్‌కౌంటర్ చేయాలన్నారు. మృతురాలి కుటుంభంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరం

*బీబీనగర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరప్రసాదని ఎమె ల్సీఎలిమినేటి కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన దొడ్డి జంగమ్మ, కడెం శిరీషలకు వైద్య ఖర్చుల నిమిత్తం సిఎం సహాయ నిధి నుంచి మంజూరు అయిన చెక్కులను వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డితో కలిసి ఆయన సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సామల లక్ష్మారెడ్డి, వాకిటి చంద్రశేఖర్‌రెడ్డి, కడెం జంగయ్య, గాండ్ల బాలరాజు, మంద భాస్కర్, ఎండి.మున్నా తదితరులున్నారు.

# ఆయుష్మాన్ పథకం పేదలకు వరం

*దేవరకొండ,ఫిబ్రవరి27, ప్రభాతవార్త:*



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకం పేదలకు వరం లాంటిదని బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి జల్దా బాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్రంలో అమలవుతున్న ఆరోగ్య శ్రీ పథకంతోపాటు, కేంద్ర ప్రభుత్వ పథకం ఆయుష్మాన్ భారత్ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందన్నారు. ఈ పథకం ద్వారా 5వందల రకాల రోగాలవరకు లబ్ది పొందే అవకాశం ఉందన్నారు. 5లక్షలవరకు ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందేందుకు వెసులుబాటు ఉందని , అర్హులైన నిరుపేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి నిరుపేద కుటుంబానికి ఉచిత వైద్యం అందించాలన్న కేంద్ర ప్రభుత్వ ఆశయం నెరవేరిందని అన్నారు. బిజెపి పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రంలో అమలైనట్లు ఆయన తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి బిల్యానాయక్ పరామర్శ

*దేవరకొండ,ఫిబ్రవరి27, ప్రభాతవార్త:*



దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన సిరందాసు రవి కుమారుడు సాయికుమార్ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ సమీపాన జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి పై ౹్రాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా సో మవారం టిపిసిసి సభ్యులు, దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు బిల్యానాయక్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. సాయికుమార్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులను ఆయన కోరారు. ఆయన వెంట కోల్‌ముంతలపహాడ్ గ్రామ సర్పంచ్ రవినాయక్, బాల్‌సింగ్ నాయక్, వస్రామ్, తదితరులు ఉన్నారు.

# మోదీ హయాంలో కుప్పకూలిన ఆర్థిక వ్యవస్థ

## జోడోయాత్రలో మాజీ ఎమ్మెల్యే బాలునాయక్

*డిండి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

బిజెపి ఆధ్వర్యంలోని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో ఆర్థిక వ్యవస్థ కుప్పకూలే పరిస్థితికి దిగజారిందని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ విమర్శించారు. సోమవారం హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా డిండి మండల పరిధిలోని వీరబోయినపల్లి గ్రామంలో ప్రతి గడపగడపకు హాథ్ సే హాథ్ జోడోయాత్ర మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ చేపట్టారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా 4వేల కిలోమీటర్ల పాదయాత్ర పూర్తిచేసుకుని వివిధ వర్గాల ప్రజల యొక్క కష్టాలను వారు ఎదుర్కొనే ఇబ్బందులు తెలుసుకుంటూ ఈ దేశంలో భిన్నత్వంలో ఏకత్వంలో భాగంగా 75 సంవత్సరాలు భారతదేశంలో అన్ని కులాలు మతాలు సామరస్యంగా జీవించేటువంటి భారతదేశంలో అందరికీ సమానమైన హక్కులు కలిగి ఉండి అందరూ కూడా శాంతియుతంగా ఉండాలని కోరుకునే భారతదేశాన్ని 9



సంవత్సరాల క్రితం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఈ దేశాన్ని కులాలవారీగా మతాలవారీగా విభజించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ తన పాదయాత్ర ద్వారా దేశం సుభిక్షంగా ఉండాలనేదే రాహుల్‌గాంధీ యొక్క జోడోయాత్ర ఉద్దేశ్యమన్నారు. రాహుల్‌గాంధీ సందేశాన్ని గ్రామ గ్రామానికి తీసుకొని వెళ్లాలని హాథ్ సేహాథ్ యాత్ర కొనసాగింపుగా భారత దేశంలో అన్ని పిసిసిల ఆధ్వర్యంలో ఈకార్యక్రమం జరుగుతుందని, మన రాష్ట్రంలో మార్చి 6న పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమ్మక్క సారక్క ఆశీస్సులు



తీసుకొని హాథ్‌సేహాథ్ జోడో కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందన్నారు.

దేవరకొండ నియోజకవర్గంలో ఈనెల 8వ తేదీన నుంచి చందంపేట మండలం తెల్దేవరపల్లి నుంచి ప్రారంభించామని, దేశంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలు ఏవైతే ఉన్నాయో ఎన్నికల ముందు ఇచ్చిన అనేకమైన హామీలను నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలను ఏ విధంగా మోసం చేస్తున్నాడో ప్రజలకు వివరించి హాత్సే హాత్ జోడో కార్యక్రమం ద్వారా ప్రతి పల్లెలో ప్రతి గ్రామంలో ప్రతి గూడెంలో ప్రతి మహిళను ప్రతి రైతును కలిసి వివరిస్తామన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ భృతి ఇస్తామని నిరుద్యోగులను మోసం చేసిన కేసీఆర్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని శాఖలలో అన్ని పోస్టులకు నోటిఫికేషన్లు ఇచ్చి మెగా డీఎస్సీ నిర్వహించి ఎక్కువ మొత్తంలో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ ఖాళీల భర్తీ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ అధికార ప్రతినిధి ఎంఏ సిరాజ్ ఖాన్, డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ డిండి మండల అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల కార్యనిర్వాహక అధ్యక్షులు బద్దెల శ్రీనివాస్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, దిండి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాణిక్యమ్మ, మూడవత్ లక్‌పతినాయక్, జంగా గిరీష్‌యాదవ్, లింగయ్యయాదవ్, మూడవత్ భీముడు నాయక్, సర్పంచులు నాగేశ్వరరావు, లక్ష్మణ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని మాధవరెడ్డి, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధితుడికి ఎల్ఓసి అందచేత

*డిండి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*



హైదరాబాద్ పంజాగుట్టలోని నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ హాస్పిటల్‌లో మండల కేంద్రానికి చెందిన విబూది మన్యం ఆనారోగ్యంతో జాయిన్ అవ్వగా ముఖ్యమంత్రి సహాయనిధి కోసం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు, డిండి రైతు బంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వరరావుకు సమాచారం చేరవేయగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రవీంద్రకుమార్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధికి మంజూరు చేయవలసిందిగా కోరగా, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి విబూధి మన్యంనకు చికిత్స నిమిత్తం మంజూరైన రూ.1లక్షల విలువగల ఎల్ఓసి కాపిని బాధిత కుటుంబసభ్యులకు బిఆర్ఎస్వి మండలశాఖ అధ్యక్షులు గుర్రం సురేష్ అందజేశారు. ఈసందర్భంగా బాధిత కుటుంబసబ్యులు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌కు, మండలపార్టీ అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## వైద్య విద్యార్థిని ప్రీతి మృతికి నివాళి

*చిట్యాలరూరల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:*



వైద్య విద్యార్థి మృతికి కారణమైన సైఫ్ తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సబ్యులు పల్లపు బద్దుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేధింపులు భరించలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడి నిమ్స్ ఆసుపత్రిలో ఐదు రోజులుగా మృత్యువుతో పోరాడిన వరంగల్ పీజీ వైద్యవిద్యార్థిని ధారవత్ ప్రీతి(26) మృతి చెందడం పట్ల చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో బీజేపీ గ్రామశాఖ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి విద్యార్థులు, యువకులు కొవొత్తుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామ కూడలితో ప్రీతి చిత్రపటానికి పూలమాల వేసి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ర్యాగింగ్, వేధింపులకు బలైన వైద్య విద్యార్థిని ప్రీతి శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునావృతం కాకుండా ప్రభుత్వం చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, అలాగే ప్రీతి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉయ్యాల లింగస్వామి, పాలకూరి వెంకన్న, పాకాల దినేష్, బూత్ కమిటీ అద్యక్షులు ఈదుల పవన్, సుంకరి మల్లేష్, చింతకాయల రాము, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అందని ద్రాక్షగా ప్రభుత్వ ఇండ్లు

*కట్టంగూర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

పేదలకు అందని ద్రాక్షలాగా ప్రభుత్వ ఇండ్లు మారాయని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజశేఖర్‌రెడ్డి విమర్శించారు. సోమవారం మండలంలోని దుగినెవెల్లిలో బిజెపి జిల్లా కార్యదర్శి మండల వెంకన్న అధ్యక్షతన జరిగిన ప్రజాగోస బిజెపి భరోసా యాత్రలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ రాజ్యాంగ వ్యతిరేక ప్రజా వ్యతిరేక నిర్ణయాల వల్ల తెలంగాణ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, అదేవిధంగా యువకులకు ఉద్యోగాలు కల్పించడంలో, నిరుద్యోగగ భృతి ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం తన హామీని నిలబెట్టుకోలేకపోయిందన్నారు. రైతుబంధు ఇవ్వకుండా రైతులకు రుణమాఫీ చేయకుండా ప్రబుత్వం రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. ఎన్నికల ముందు కేసీఆర్ హామీలను నమ్మొద్దని నరేంద్రమోడీ గారి నాయకత్వాన్ని బలపరచాలని బిజెపిని ఆశీర్వదించాలని ఈ సందర్భంగా కోరారు. ఈకార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఐతరాజు సిద్దు, మండల అధ్యక్షులు నూకల సుధాకర్‌రెడ్డి, జిల్లా



కార్యవర్గసబ్యులు పసుల సైదులు, మాజీ జిల్లా కార్యవర్గసభ్యులు మారం శేఖర్‌రెడ్డి, పాదూరి వెంకట్‌రెడ్డి, తాండూర్ సైదులు, బసవోజు. వినోద్, కత్తుల. హనుమంతు, బూత్ అధ్యక్షులు జాడిగల వీరేష్, తరాల రమేష్, గజాణబోయిన శ్రీను మన్నెం, శివ పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఎంపి కోమటిరెడ్డి 1.25లక్షల సహాయం

*కట్టంగూర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన ఊట్కూరి నాగేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తన ప్రగాఢ సానుభూతి తెలియపరిచి ఖర్చుల నిమ్మితం రూ.25వేలను, కూతురు పేరున మరో రూ.1లక్షను మొత్తం రూ.1.25లక్షలను మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్ ద్వారా పంపించి ఆ కుటుంబానికి అందించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొని ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈకార ్యక్రమంలో మాజీ ఎంపిపి రెడిపల్లి వెంకటమ్మసాగర్, పట్టణ కా ంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, సీనియర్ కాంగ్రెస్‌నాయకులు మేడి ఈదయ్య, మాజీ ఉపసర్పంచి మేడి వెంకన్న, మాతంగి యాదయ్య, కొంపెల్లి లక్ష్మయ్య, జిల్లా కాంగ్రెస్‌నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి,



యర్కల లక్ష్మీనారాయణ, వార్డు సభ్యులు ఊట్కూరి శ్రీను, కాపుగంటి గోపి, పొడిచేటి శ్రీకాంత్, మైనం దేవేందర్, కాపుగంటి నరేష్ ,ఊట్కూరి వెంకటేష్ ,ధగడ్ మధు, సాయి, హరిబాబు, ఉపేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# కేరళ హైస్కూల్ తనిఖీ

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*

పట్టణంలో పదవ తరగతి ఎఫ్ఏ మార్కుల పర్యవేక్షణ బృందం సభ్యులు గెజిటెడ్ పురుషోత్తం, కొత్తసుధీర్, శశిధర్‌లు స్థానిక కేరళ హైస్కూల్‌ను తనిఖీ చేసి పదవ తరగతి విద్యార్థుల సబ్జెక్ట్‌లకు సంబంధించిన ఎఫ్ఏ, ఫేర్‌నోట్‌లను పరిశీలించారు. విద్యార్థులందరూ అన్ని సబ్జెక్టులకు సంబంధించిన ప్రాజెక్ట్‌లను, ఇతర అంశాలను వివరణ వ్రాయడంతో పర్యవేక్షణ బృందం సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ.బారీ, ప్రిన్సిపాల్ సెలీనా బారీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రేడ్స్‌మెన్, మైనింగ్ స్టాప్‌పట్ల అమానుషంగా వ్యవహరిండచం మానుకోవాలి

**-ఏఐటీయూసీ నేత జూపాక**

రామగిరి,ఫిబ్రవరి27,ప్రభాతవార్త

సింగరేణి సంస్థలో పని చేస్తున్న మైనింగ్ స్లాఫ్, సూపర్‌వైజర్ల, టెక్నీషియన్స్ పట్ల యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరు అమానుషంగా ఉన్నదన్నారు. వెంటనే ఈతీరును సింగరేణి సంస్థ మార్చుకోవాలని ఆర్జీ3 ఏరియా బ్రాంచ్ సెక్రటరీ జూపాక రామచంద్రర్ డిమాండ్ చేశారు. సోమవారం రామగిరి మండలంలోని సెంటీనరీ కాలనీలోగల ఏఐటీయూసీ కార్యలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్జీ3 ఏరియా బ్రాంచ్ సెక్రటరీ జూపాక రామచంద్రర్ మాట్లాడారు. సింగరేణి సంస్థలో పని చేస్తున్న ట్రేడ్స్ మెన్, మైనింగ్ స్లాఫ్, సూపర్‌వైజర్ల, టెక్నీషియన్స్ బొగ్గు ఉత్పత్తిలో ప్రధాన భూమిక పోషిస్తున్నారని అన్నారు. ఈక్రమంలో వీరు వయసుతో పాటు వివిధ జబ్బులతో బాధపడుతూ మెడికల్ ఆన్‌ఫిట్ వెళ్తే,




అయితే వీరికి సర్ఫేస్ జనరల్ మజ్దూర్ పోస్టులు ఇవ్వడం దుర్మార్గమైన చర్యని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ ఉన్నప్పుడు ట్రేడ్స్ మెన్, మైనింగ్ స్లాఫ్, సూపర్‌వైజర్ల, టెక్నీషియన్స్ ఆన్‌ఫిట్ అయితే వారికి సూటబుల్ జాబ్ ఇవ్వాలని పట్టుబట్టి ఇప్పించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం ఉన్న చేతకానీ గుర్తింపు సంఘం టీబీజీకేఎస్‌తో వివిధ జబ్బులతో బాధపడుతూ మెడికల్ ఆన్‌ఫిట్ వెళ్తే, అయితే వీరికి సర్ఫేస్ జనరల్ మజ్దూర్‌గా మారుతున్నారని మండిపడ్డారు. ఈ వ్యవహారంపై వెంటనే సింగరేణి యాజ మాన్యం, గుర్తింపు సంఘంగా కాల పరిమితి ముగిసిన కానీ చెప్పుకుంటున్నా టీబీజీకేఎస్ మైనింగ్ స్లాఫ్, సూపర్‌వైజర్ల, టెక్నీషియన్స్ ఆన్‌ఫిట్ అయితే వారికి సూటబుల్ జాబ్ ఇప్పించేలా కృషి చేయాలని హితవపలికారు. లేని పక్షంలో ఏఐటీయూసీ ఆందోళన కార్యక్రమాలు ఏవిధంగా చేస్తామో త్వరలో ప్రకటించి టేడ్స మెన్, మైనింగ్ స్లాఫ్, సూపర్‌వైజర్ల, టెక్నీషియన్స్ ఆన్‌ఫిట్ అయితే వారికి సూటబుల్ జాబ్స్ ఇప్పింస్తామన్నారు. ఈకార్యక్రమంలో ట్రేడ్స మెన్ ఇంచార్జీ మ్రరి రాజు, కన్వీనర్ ఇప్ప గంగాధర్, ఆర్గనైజర్ సెక్రటరీ మందల రామచంద్రారెడ్డి, తదితరులున్నారు.

## కడుపునిండా అన్నం పెట్టడం లేదు సారూ..

**-గురుకుల పాఠశాల విద్యార్థుల ఆవేదన వ్యక్తం...**

**-ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆహార భద్రత కమీషన్ సభ్యులు వోరగంటి ఆనంద్...**

**-దేవం పల్లి ప్పిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి...**

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని దేవంపల్లి తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆహార భద్రత మిషన్ సభ్యులు ఓరగంటి ఆకస్మికంగా సోమ వారం తనిఖీ చేపట్టారు. మండలం గురుకుల పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు సామాజిక మాధ్యమం వాట్సప్ ద్వారా అందిన ఫిర్యాదు మేరకు ఆహార భద్రత కమీషన్ సభ్యులు వోరగంటి ఆనంద్,అధికారులతో కలిసి పాఠ శాలను ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సంద ర్భంగా గురుకుల పాఠశాలలోని విద్యార్థులు హాజరు,ఆరోగ్యం వివరాలను అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. మెనూ పాటించడం లేదని కనీసం పెట్టిన అహారం అయినా కడుపునిండా అందించడం లేదు సార్ అంటూ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. పాఠశాల ఆవరణలోని పరిసర ప్రాంతాలను క్లాస్ రూమ్, డైనింగ్ హాల్, వంటగది పరిశీలించి విద్యార్థులతో విడివిడిగా ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి పాఠశాలల్లోని సమస్యలను నేరుగా అడిగి తెలుసు కున్నారు. పాఠశాల ఆవరణంలో ఫిర్యాదుల పుస్తకం అందుబాటులో లేకపోవడం, ఫుడ్ కమిటీలు పేరుకు మాత్రం ఉన్నా సరిగా పని చేయకపోవడం పట్ల ఓరగంటి ఆనంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలను తనిఖీ చేస్తున్న ఆహార భద్రత కమీషన్ సభ్యులు, అధికారులు ఎదుటే రిజిస్టర్లో ప్రిన్సిపాల్ సెలవు పెట్టారని వైస్



ప్రిన్సిపాల్ రిజిస్టర్లో నమోదు చేయగా ఆనంద్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రిన్సిపాల్ పనితీరుపై చర్యలు తీసుకోవాలని రిపోర్ట్ అందజేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల్లోని పై సమస్యలపై విచారణ జరిపి పది రోజుల్లో కమీషన్ కార్యాలయానికి నివేదికను అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పీడీ, తహసీల్దార్ లక్ష్మారెడ్డి, ఎంపీడీవో దివ్యదర్శన్‌రావ్, ఎంఈవో, అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## మా డ్యూటీలు మాకు ఇప్పించాలి

**- నెల రోజులుగా విధులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం**

**- సీనియారిటీ ప్రకారం మమ్మల్ని సర్ఫేస్‌లోనే కొనసాగించాలి**

**- జనరల్ మజ్దూర్ కార్మికుల ఆవేదన**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

నెల రోజులుగా డ్యూటీలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, మా డ్యూటీ మాకు ఇప్పించి సర్ఫేస్‌లోనే కొనసాగించాలని జనరల్ మజ్దూర్ కార్మికులు సోమవారం



యైటింక్లయిన్‌కాలనీలోని ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 7ఎల్ఇపి, వకీలుపల్లి గనిలో 2011, 2014, 2015, 2016లో అపాయింట్మెంట్ అయి కంపెనీ అవసర నిమిత్తం 40 మందిని డిప్యూటేషన్‌పై ఓసిపి 3లో 4 సంవత్సరాలు అధికారులు పని చేయించారని, ఇప్పుడు మమ్మల్ని సర్ఫేస్ విధుల నుంచి తొలగించి అకార ణంగా వకీలుపల్లి గనికి వెళ్లమని చెప్తూ కొత్తగా అపార్ట్మెంట్ అయిన వారికి సర్ఫేస్‌లో అవకాశాలు ఇస్తున్నారని, దీని వల్ల 40 మంది కార్మికులం తీవ్రంగా నష్టపోతున్నామని అన్నారు. మమ్మల్ని మైన్ రూల్స్, డిజిఎంఎస్ రూల్స్, కంపెనీ పర్మినెంట్ పాలసీ ప్రకారం ఎక్కడ పని చేశారో అక్కడే పర్మినెంట్ చేయాలని వారు కోరారు. మా సమస్య పరిష్కరించకపోతే తొందర లోనే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడు తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో జనరల్ మజ్దూర్ కార్మికులు బి.రాజేష్, అంబీర్, రవి కుమార్, దాసరి కుమార్, చరణ్ తేజ్, కనకం రాజేష్, పోరండ్ల శంకర్, నిమ్మతి సాగర్, తీగల శంకర్, లక్కం నగేష్, కె.తిరుపతి, ఊరడి శ్రీనివాస్, ఎస్‌కె.నిజామొద్దిన్, కన్నూరి కిరణ్, బండి రాజేష్, కండె ఓంకార్, ఎం.విజయ్ పాల్గొన్నారు.

## మెడికో ప్రీతి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

వరంగల్ కాకతీయ యూనివర్సిటి మెడికల్ విద్యార్థిని ప్రీతి మృతి చాలా బాధాకరమని, ర్యాగింగ్ చేసిన వారిని గుర్తించి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ముస్లిం మైనార్టీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద కొవ్వొత్తులు వెలిగించి మృతి చెందిన ప్రీతికి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## వైద్య విద్యార్థి ప్రీతి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

**-- ఏఐఎవైఎస్ మండల అధ్యక్షులు పారునంది జలపతి**

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

వరంగల్ మెడికల్ కాలేజీలో పీజీ మొదటి సంవత్సరం చదువుతున్న వైద్య విద్యార్థి ప్రీతి కళాశాలలో ర్యాగింగ్ కారణంగా బలవన్మరణానికి ప్రయత్నించి, అపాస్మారక స్థితిలోకి చేరుకుని గత వారం రోజులుగా మృత్యువుతో పోరాడి ఆదివారం మృతి చెందడం అత్యంత దురదృష్టకరమని అని ఏఐఎవైఎస్ మండల అధ్యక్షులు పారునంది జలపతి అన్నారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తిమ్మాపూర్ మండల శాఖ పక్షాన ఈ ఘటనకు కారణమైన సీనియర్ విద్యార్థి సైఫ్‌ను కఠినంగా శిక్షించి, వారి కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఎంతో భవిష్యత్తు ఉన్న ఆమె మృతి బాధకరమని ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

## ఎండిపోతున్న పంటలకు నీరందించండి

**- జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

పాలకుర్తి, ప్రభాతవార్త.



వేంనూర్ పంప్‌హౌస్ మీద ఆధారపడ్డ ముంజంపల్లి, మారేడుపల్లి, ఉండేడ, వేంనూర్ గ్రామాల రైతుల పంటల పొలాలు సాగునీరు అందక ఎండిపోతున్నాయని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఈ గ్రామాలకు రైతులతో కలిసి ఆయన సోమవారం వేంనూర్ పంప్‌హౌస్‌ను సందర్శించారు. గత కొద్ది రోజుల నుంచి ఈ గ్రామాలకు చెందిన రైతులకు సాగునీరు అందడం లేదని, ప్రాజెక్ట్ నిర్మాణం కోసం భూములు ఇచ్చిన రైతులు నేడు సాగునీరు అందక కన్నీటి పర్యాంతం అవుతున్నారని ఆయన ఆరోపించారు. జిల్లా మంత్రి, ఈ ప్రాంత శాసన సభ్యుడైన కొప్పుల ఈశ్వర్ చోద్యం చూస్తున్నాడని ఆయన ఆరోపించారు. రైతుల ఇబ్బందులను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోవడం జరిగిందని, అలాగే సంబంధిత అధికారులను వివరణ అడిగి నప్పుడు ప్రభుత్వం సంబంధిత కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించకపోవడం వల్ల ఉద్యోగులు సహకరించడం లేదని, దీని ద్వారా రైతులకు నీరు అందడం లేదని అధికారులు చెప్పినట్లు లక్ష్మ ణ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, పూదరి రమేష్, లింగారెడ్డి, బాలసాని మల్లేశం గౌడ్, వ్యాళ్ల అనిల్ రెడ్డి, సింగాతి వెంకటస్వామి, శ్రీనివాస్, గాజుల వినయ్, సాయి కుమార్ గౌడ్ తదితరులున్నారు.

## అఖిల భారత యాదవ మహాసభ మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



అఖిల భారత యాదవ మహాసభ మల్లాపూర్ మండల సమావేశాన్ని మండల కే ంద్రంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో జిల్లా అధ్యక్షుడు పలుమూర్ మల్లేష్‌యాదవ్ అధ్యక్షతన సోమవారం జరిగింది. కాగా మండల గౌరవాధ్యక్షుడిగా ధనరేకుల సంతోష్‌యాదవ్, అధ్యక్షుడిగా సంగ గంగరాజం, ప్రధాన కార్యదర్శిగా బైరి రాకేష్‌లు, ఉపాధ్యక్షులుగా చెర్ల సతీష్, ముక్కెర మల్లయ్య, మదన్, దానవేని సోమయ్య, గౌరవ సలహాదా రుడిగా వెల్పుల రాజగంగారాంలు ఏకగ్రీవంగా నియమకమయ్యారు. ఈ కార్యక్రమంలో రమేష్, కాగు సురేష్, దానవేని సోమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గనవేని మల్లేస్‌యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ముఖేష్‌యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు అంజయ్య యాదవ్, బండ మల్లేష్‌యాదవ్, నియోజకవర్గ ఇంచార్జి లక్కం మల్లేష్‌యాదవ్, మండలాధ్యక్షుడు రెబ్బసు మల్లయ్య, రెబ్బటి రాజేంధర్, కలుసాని రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారం దిశగా కాంగ్రెస్ పార్టీ



*మునగాల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచార దిశగా ముందుకు సాగుతున్నట్లు నల్లగొండ ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపిటిసి ఉప్పుల రజిత జానకిరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ చేపట్టిన హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని ముందుకు నడిపించాల్సిన పార్టీ కార్యకర్తలపై ఉందన్నారు. నేటి ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధి విధానాలను ప్రజలకు చైతన్యపరుస్తూ గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని గుర్తు చేస్తూ మరోమారు ప్రజలను చైతన్యవంతం చేయడంలో భాగంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరు ముందుకు తీసుకుపోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు సామాజిక న్యాయం, 50 శాతం రిజర్వేషన్లు ఎస్సీ, ఎస్టీ, బిసిలకు కల్పిస్తుందన్నారు. ప్రజా బాగోగులు చూడడమే కాకుండా ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ప్రచార కరపత్రాలతో పాటు స్టిక్కర్లు అంటించాలన్నారు. కోదాడలో నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, కాసర్ల కోటేశ్వరరావు, కొలిశెట్టి బుచ్చిపాపయ్య, హరిబాబు, ప్రకాష్‌రెడ్డి, వేనేపల్లి వీరబాబు, శంకర్‌రెడ్డి, చంద్రయ్య, రషీద్, ఉమామహేశ్వరర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## నేర సమీక్షా సమావేశం

*నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ చేపట్టిన ఫంక్షనల్ వర్టికల్స్ పటిష్ట అమలయ్యేలా చూడాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ నేర విచారణలో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా కన్విక్షన్ రేటును పెంచాలని., జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్ కేసులు లేకుండా చూడాలని అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ కె. అపూర్వరావు ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించడానికి ప్రణాళికా ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టిసారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పనిచేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ చేపట్టిన 16 ఫంక్షనల్ వర్టికల్స్ పటిష్టంగా అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, కమ్యూనిటీ పోలీ సింగ్ ద్వారా గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని, ప్రజలకు అందు బాటులో ఉంటూ సమర్ధ వంతమైన సేవలు అందజే యాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ కెఆర్‌కె ప్రసాదరావు, ఎస్‌బి డిఎస్పీ మొగిలయ్య, డిసిఆర్‌బి డిఎస్పీ రమేష్, నల్లగొండ డిఎస్పీ నరసింహారెడ్డి, దేవరకొండ డిఎసీ ్ప నాగేశ్వరరావు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.



## నిరుపేదల పిల్లలకు నాణ్యమైన విద్య అందించడమే కేసిఆర్ లక్ష్యం

### -ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

*బొమ్మలరామారం, ప్రభాతవార్త :*

బొమ్మలరామారం మండలం ఫక్కిర్‌గూడెం ప్రాథమిక పాఠశాల బొమ్మల రామారం మండలంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి మాట్లాడుతూ .. ప్రాథమిక పాఠశాలలో సివిల్ వర్క్, ఫర్నిచర్ ఇతర సామాగ్రి సంబంధించిన అంచనా వ్యయం రూ.7,85,6310లను మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి నారాయణరెడ్డి, ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి, ఎంపీడీవో సరిత, తహసిల్దార్ పద్మసుందరి, స్పెషల్ ఆఫీసర్ జ్యోతికుమార్, విద్యాశాఖ అధికారి ఎంఈవో కృష్ణ, గ్రామ సర్పంచ్ మెడబోయిన గణేష్, సింగల్ విండో చైర్మన్ గూదె బాలనర్సిం హ్మా, కొండల్ పంచాయతీ సెక్రటరి పాపయ్య, ఉపాధ్యాయులు హెచ్‌ఎం పీ.శివనారాయణ, బి.ఆంజనేయులు, బి.లక్ష్మీనారాయణ, వార్డు సభ్యులు పల్లపు సుజాత, జోగు లక్ష్మి, శివరాత్రి లక్ష్మీ, మెడబోయిన బాలమణి, జయమ్మ, రామచందర్, మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సింగల్ విండో డైరెక్టర్‌లు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామపెద్దలు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



## కూచిపూడి గ్రామ వాసికి కరాటేలో బ్లాక్ బెల్ట్

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

మండల పరిధిలోని కూచిపూడి గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ శెట్టి సురేష్‌నాయుడు కుమారుడు శెట్టి శ్రీ మణికంఠ ఆదివారం వరంగల్‌లో నిర్వహించిన నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్‌లో పాల్గొని ప్రతిభ కనబర్చి జాతీయ కరాటే అకాడమీ చైర్మన్ సుమన్ చేతుల మీదుగా కరాటే బ్లాక్ బెల్ట్, సర్టిఫికెట్‌ను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కరాటే ట్రైనర్ క్రాంతి, సర్పంచ్ శెట్టి సురేష్‌నాయుడు, ఆకుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### అధనపు కలెక్టర్ భాస్కర్‌రావు



*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :*

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాఫిర్యాదులలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో అధనపు కలెక్టర్ భాస్కర్‌రావు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా 38 దరఖాస్తులు వచ్చాయని ప్రజా సమస్యల సత్వర పరిష్కారంకై స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారుల వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. డబుల్ బెడ్ రూమన ఇళ్లకు సంబంధించిన దరఖాస్తులను తమ గ్రామపంచాయితీ లేదా మున్సిపల్ వార్డులలో నిర్దేశించిన ప్రాంతాలలో అందజేయాలని అధనపు కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, మత్స్యశాఖ అధికారి వెంకయ్య, ఈ.డిఎస్.సి కార్పొరేషన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వార్త
విలేకరులు
కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
నల్గొండ జిల్లా :
నల్గొండ, నల్గొండ రూరల్,
నల్గొండ క్రైం, మునుగోడు,
మునుగోడు రూరల్.
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364